


నిస్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 266 • పేజీలు : 8 • మంగళవారం 18 జూన్ 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati



# విషాదం

◆ రెండు రైల్ల డీ..గాల్లోకి లేచిన బోగి
◆ బెంగాల్లో ఆగివున్న రైలును ఢీకొన్న గూడ్స్
◆ కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌కు తీవ్ర ప్రమాదం
◆ 15మంది మృతి..60 మందికి గాయాలు
◆ సహాయక చర్యలకు ఆదేశించిన సిఎం మమతా
◆ రైలు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి
◆ మృతుల కుటుంబాలకు 2లక్షల చొప్పన సాయం ప్రకటన

**కోల్‌కతా,జూన్ 17 :** పశ్చిమ బెంగాల్లోని రంగ పనీర్ స్టేషన్ సమీపంలో సోమవారం ఉదయం ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ రైలును వెనుక నుంచి వేగంగా వచ్చిన గూడ్స్ రైలు ఢీకొట్టింది. దీంతో కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ రైలు వెనుక మూడు బోగీలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. ఈ ప్రమా దంలో ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులు మృతి చెందగా, 60 మంది గాయపడ్డారు. మృతు ల సంఖ్య మరింత పెరిగే మిగతా 7లో



◆ పోలవరంను సర్వనాశనం చేసిన జగన్
◆ రాజకీయాల్లో ఉండదగిన వ్యక్తి కాదు
◆ కలల ప్రాజెక్టును పూర్తిగా దెబ్బతీసారు..
◆ వేలకోట్లు వృధా చేసిన నాటి పాలకుడు
◆ గట్టిగా కష్టపడితే మరో నాలుగేళ్లు పడుతుంది
◆ పోలవరంను సందర్శించిన సిఎం చంద్రబాబు..
◆ పనుల తీరు పరిశీలన...అధికారులతో చంద్రబాబు చర్చలు



# నా మనసంతా పోలవరమే

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు అనేక సంక్షోభాలను ఎదుర్కొంది.. పోలవరం ప్రాజెక్టు కోసం తాను పడిన కష్టాన్ని జగన్ బూడిదలో పోసిన పన్నీరు చేశారు.."



**పోలవరం, జూన్ 17 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు అనేక సంక్షోభాలను ఎదుర్కొందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం తాను పడిన కష్టాన్ని జగన్ బూడిదలో పోసిన పన్నీరు చేశారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుకు మిగతా 7లో

## వైసిపికి శిద్దా రాజీనామా



**అమరావతి,జూన్ 17 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం తర్వాత ఒక్కొక్కరుగా రాజీనామా చేయడం మొదలు పెట్టారు. మాజీ మంత్రి, సీనియర్ నేత రావెల కిశోర్ బాబుతో రాజీనామాలు మొదలయ్యాయి. ఇప్పటికే పలువురు సీనియర్లు, కీలక నేతలు, రాజీనామా చేసి బయటికి వచ్చేశారు. తాజాగా మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత శిద్దా రాఘవరావు మిగతా 7లో

## రాజకీయాల్లోకి శశికళ ప్రవేశం



**చెన్నై,జూన్ 17 :** తమిళనాడులో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకే కూటమి క్లీన్ స్వీప్ చేసింది. అన్నాడీఎంకే తో పాటు.. బీజేపీ కూడా తుడిచి పెట్టుకుపోయింది. దీంతో డీఎంకేకి పోటీ లేని పరిస్థితి కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో దివంగత సీఎం జయలలిత సహచరిణి శశికళ మళ్లీ పొలిటికల్ సీన 'లోకి ఎంట్రీ ఇచ్చారు. తమిళనాడుకు నేనున్నానంటున్నారు. తన పని మిగతా 7లో

## సొంతంగానే కరెంట్ బిల్లుల చెల్లింపు

◆ అసోం సిఎం హిమంత బిశ్వశర్మ కీలక నిర్ణయం
◆ మంత్రులు,ఎమ్మెల్యేలు, అధికారులకు సూచన..



**గౌహతి,జూన్ 17 :** అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ కీలక నిర్ణయం తీసుకున్నారు. జూలై 1 నుంచి రాష్ట్రంలోని ఉన్నతస్థాయి ప్రభుత్వ ఉద్యోగులు,మంత్రులు, మిగతా 7లో

## స్పీకర్ పదవి కోసం కసరత్తు

◆ ప్రచారంలో అయ్యన్న పాత్రుడి పేరు..?



**అమరావతి,జూన్ 17 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువు దీరినందున ఇక స్పీకర్ ఎవరన్న చర్చ మిగతా 7లో

## రాహుల్ నిర్ణయం

◆ విపక్షనేతగా ఉండేందుకు రాహుల్ విముఖత
◆ మనీష్ తివారి తదితరుల పేర్లు పరిశీలన
◆ వయనాడ్‌కు రాజీనామాకు రాహుల్ సిద్ధం





**న్యూఢిల్లీ,జూన్ 17 :** కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో గణనీయంగా సీట్లు పెంచుకోవడం, 'ఇండియా' కూటమి బలం కూడా పెరగడంతో 18వ లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ బాధ్యతలు తీసుకోనున్నారనే అంచనాలు బలంగా ఉన్నాయి. అయితే, విపక్ష నేతగా మిగతా 7లో

◆ దమ్ముంటే ఈవీఎంలను హ్యాక్ చెయ్..
◆ ఎలాన్ మస్క్‌కు బీజేపీ ఎంపీ పురందేశ్వరి ఛాలెంజ్
◆ ఎలాన్ మస్క్‌పై బీజేపీ దాడి
◆ ఈసీ మస్క్‌కు ఈవీఎం హ్యాక్ చేసే అవకాశం ఇవ్వాలన్న బీజేపీ ఎంపీ పురందేశ్వరి





## మస్క్ వ్యాఖ్యల దుమారం..

**అమరావతి, జూన్ 17 (ఆంధ్రపత్రిక):** అమెరికా అధ్యక్ష ఎన్నికలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల వినియోగంపైన బిలియనీర్, ప్రముఖ వ్యాపారవేత్త, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టిన ఎలాన్ మస్క్ ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంలను తొలగించడంతో హ్యాకింగ్‌ను మిగతా 7లో

## గంజాయి విక్రయాలకు చెక్ పెడతాం

◆ బక్రీద్ ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
◆ అన్ని నియోజకవర్గాల్లో ప్రజాదర్బార్ పరిశీలన
◆ సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కారిస్తాం..



**అమరావతి, జూన్ 17 (ఆంధ్రపత్రిక):** రాబోయే 100 రోజుల్లో ఆంధప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి విక్రయాలకు చెక్ పెడతామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రజా దర్బార్‌ను అన్ని నియోజకవర్గాల్లో నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. బక్రీద్ సందర్భంగా మిగతా 7లో

## ఆర్థికశాఖ కార్యదర్శికి ఝులక్



◆ ఆర్థికశాఖ కార్యదర్శిపై అనేక ఆరోపణలు
◆ విధుల్లో నుంచి రిలీవ్ కావొద్దు..
◆ సిఎస్ కీలక ఆదేశాలు జారీ

**అమరావతి,జూన్ 17 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ కార్యదర్శి సత్యనారాయణకు రాష్ట్ర ప్రభుత్వం ఝులక్ మిగతా 7లో

## రామ్మోహన్‌నాయుడు,అచ్చెన్నలకు ఘన స్వాగతం

◆ విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి శ్రీకాకుళానికి 200 కార్లు,350 బైకులతో ర్యాలీ
◆ స్వాగతం పలికేందుకు పెద్ద సంఖ్యలో తెదేపా కార్యకర్తలు, అభిమానులు



**విశాఖ,జూన్ 17 (ఆంధ్రపత్రిక):** కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడులకు విశాఖలో ఘన స్వాగతం లభించింది. ఇవాళ ఉదయం ప్రత్యేక విమానంలో వీరు విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. స్వాగతం పలికేందుకు పెద్ద సంఖ్యలో మిగతా 7లో



## జగన్ కీలక నిర్ణయం

◆ 19న వైకాపా విస్తృతస్థాయి సమావేశం
◆ ఓడిపోయిన అభ్యర్థులతో సమావేశమై తదుపరి కార్యచరణపై చర్చించే అవకాశం
◆ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేయనున్న జగన్

7



ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# గుండెబలం?

గుజరాత్‌లోని జామ్ నగర్‌లో కొన్ని వేలమందికి గుండె ఆపరేషన్లు చేసి, జీవితాన్ని ప్రసాదించిన కార్డియాలజిస్ట్ గుండెపోటు మరణించిన సంఘటన ఆ మధ్య కలవరపెట్టింది.ఆ డాక్టర్ వయస్సు కేవలం 41 ఏళ్ళు మాత్రమే. ఇంతకంటే చిన్నవయస్సు వాళ్ళు గుండె ఆగి మరణించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. గుండెను ఎలా పదిలంగా ఉంచుకోవాలో బోధించి, ఆచరించే 40ఏళ్ళ వ్యక్తి ఇలా అర్ధాంతరంగా గుండెపోటుతో వెళ్లిపోవడం ఎందరినో ఆలోచనల్లో పడేస్తోంది. మృత్యువుకు ఎటువంటి విభేదాలు ఉండవని అర్ధం చేసుకోవాలి.ఆ మధ్య ఆడుతూ పాడుతూ స్కూల్లో చదువుకొనే 12ఏళ్ళచిన్న పిల్లగాడు గుండెపోటుతో మరణించిన సంఘటన గుండెను పిండేసింది.మధ్యప్రదేశ్ లోఆ దుర్ఘటన జరిగింది.స్కూల్ కు వెళ్లి తరగతి గదిలో పాఠాలు విని స్కూల్ బస్సులో ఇంటికి తిరిగి వెళ్తున్న సందర్భంలో బస్సులో ఉన్నపళంగా ఒక్కసారిగా కూలిపోయాడు.ఆ వెనువెంటనే ప్రాణాలు కోల్పోయాడు.ప్రాథమిక లక్షణాలు బట్టి దానిని కార్డియాక్ అరెస్టుగానే డాక్టర్లు భావిస్తున్నారు. కరోనా తర్వాత ఇటువంటి కేసులు పెరుగుతున్నట్లుగా అధ్యయనాలు చెబుతున్నాయని డాక్టర్లు అంటున్నారు.ఇంత చిన్న వయస్సులో ఇలా గుండె ఆగిపోయిన సంఘటన ఇదే మొట్టమొదటిసారిగా మధ్యప్రదేశ్ లో చెప్పుకున్నారు. సమాచారం అందింది కాబట్టి ఇలా చెబుతున్నారు కానీ,బయటకు తెలియకుండా ఇలాంటి కేసులు ఇంకెన్ని నమోదవుతున్నాయో!అనే మాటలు కూడా వినపడుతున్నాయి.ఇది కేవలం మధ్యప్రదేశ్‌కు చెందిన ఉదంతం మాత్రమే.ఇంతకంటే చిన్నారులు కూడా గుండెపోటుతో మరణిస్తున్నారనే వార్తలు ఈ మధ్య తరచూ వింటున్నాం.వింటానికే హృదయ విదారకంగా ఉన్నా,ఈ అంశంపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాల్సిందే.కొన్ని నెలల క్రితమే,వరంగల్ జిల్లా చెన్నారావుపేటకు చెందిన 8ఏళ్ళ బాలుడు చికిత్స పొందుతూ ఉన్నపళంగా కార్డియాక్ అరెస్టుతో ప్రాణాలు ఒదిలాడు.చిన్నపిల్లలు, యువత కూడా గుండెపోటుకు గురయ్యే పరిస్థితులు రావడం ఆరోగ్యపరంగా పెద్ద సవాల్ గా భావించాలి.అతి వ్యాయామంతో క్రీడాకారులు, సినిమా హీరోలు ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. పోటీతత్వం, తానేంటో చూపించాలనే తపన,తద్వారా గుండెపై పడే ఒత్తిడితో ప్రాణాలు కోల్పోయేవారి సంఖ్య పెరుగుతోంది.అందులో యువత ఉండడం అనారోగ్యకర పరిణామం. ఒకప్పుడు 60ఏళ్ళు దాటిన తర్వాత వచ్చే గుండెపోటు ఇప్పుడు చిన్న వయస్సులోనే వస్తోంది.షుగర్,బిపి,అధికబరువు,అధిక కొలెస్ట్రాల్,మానసిక ఒత్తిడి మొదలైనవి గుండె జబ్బుకు ప్రధానమైన కారణాలుగా చెబుతారు.ఇవ్వేమీ లేని చిన్నవారు కూడా గుండెపోటుకు గురవుతున్నారు.చిన్నపిల్లలు, యువతకు కూడా షుగర్,బిపి వచ్చేస్తున్నాయి.గుండెజబ్బులు మగవాళ్ళ కంటే ఆడవాళ్లకు తక్కువగా వస్తాయనే ప్రచారం నిన్నటి దాకా ఉంది.ఇప్పుడు ఆ సిద్ధాంతం తప్పనివైద్య పరిశోధకులు చెబుతున్నారు.చిన్నారులకు గుండెపోటు ఎందుకు వస్తోందో ఇంకా బలంగా పరిశోధనలు జరగాల్సివుంది.గుండె జబ్బులు రాకుండా ఉండడం చాలా వరకూ మన చేతుల్లోనే ఉందని కూడా డాక్టర్లు అంటుంటారు.లైఫ్ స్టైల్ జబ్బుల ఖాతా పెరుగుతోంది. చిన్నపాటి క్రమశిక్షణతో వీటన్నిటిని అధిగమించవచ్చని సూచిస్తున్నారు. శారీరక వ్యాయామం,యోగ,ఆహార నియమాలు,కళలు, ఆధ్యాత్మికత ఆరోగ్యాన్ని ఇస్తాయని ఎక్కువగా వింటున్నాం.శారీరకమైన ఒత్తిడిని తగ్గించు కోవడంతో పాటు మనోప్రవృత్తిని మంచిదారిలో పెట్టడానికి ఇవన్నీ ఉపయో గపడతాయని భావించాలి. ఆరోగ్యకరమైన ఆహారం కొరత, ఆరోగ్యకరమైన వాతావ రణం లేకపోవడం,పేదరికం,వసతుల లేమి మొదలైన ఎన్నో సవాళ్లు కూడా ఉన్నాయి. జన్యుపరమైన అంశాలు కూడా దాగి వున్నాయి.ముఖ్యంగా పిల్లల విషయంలో చదువు ఎంత ముఖ్యమో, ఆటపాటలు కూడా అంతకంటే ఎక్కువ ముఖ్యం. వీటన్ని టిని సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకెళ్లాలి. ప్రపంచవ్యాప్తంగా పిల్లల ఆరోగ్యం కూడా పెద్ద సవాల్ గా మారుతోంది.కరోనా ప్రభావం కూడా ప్రజా రోగ్యంపై ఎక్కువగా ఉంది.కరోనా అనంతరదుష్ప్రభావాలు కూడా ఎక్కువ స్థాయిలో నమోదవుతున్నాయి.ఆరోగ్యం,ముఖ్యంగా పిల్లల ఆరోగ్యంపై ఇంకా కసరత్తులు పెరగాలి. ఆరోగ్యకరమైన మెదడు, మనసు,శరీరం మూడూ ముఖ్యం.

# రుణమాఫీ కోసం తీవ్ర కసరత్తు

ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేయాలని భావిస్తున్న తెలంగాణ సర్కారు ఆ దిశగా తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇందుకోసం సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటిరే పలుసమీక్షలు చేసి నిధుల సమీకరణపై దృష్టి సారించారు. ఇప్పటికే అధికారులు బ్యాంకర్లతో మాట్లాడి రెండు లక్షల రూపాయల రుణం తీసుకున్న వారి జాబితాను తెప్పించుకున్నారు. మొత్తం ఎంత మంది ఉన్నారు. రుణమాఫీ చేయాలంటే ఎంత ఖర్చు అవుతుందనే అంచనాల్లో బిజీగా ఉన్నారు. రెండు మూడు రోజుల్లోనే ఈ పక్రియ కొలిక్కిరానుంది. అనంతరం ఆ జాబితాను ముందు ఉంచుకొని అసలు లబ్ధిదారుల జాబితను సిద్ధం చేయనున్నారు. 2 లక్షల రుణమాఫీ కోసం విధివిధానాలు ఖరారు చేస్తూనే నిధుల వేట ముమ్మరం చేసింది. అందుబాటులో ఉన్న అన్ని అంశాలను పరిశీలించాలన్న ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు రకరకాల ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. రుణమాఫీ నిజంగా అర్హులైన వారికి మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటి వరకు రైతు బంధు ఇచ్చినట్టు అన్న వర్గాలు రుణమాఫీ చేయొద్దనే ఆలోచన ఉంది. అందుకే అర్హులను గుర్తించేందుకు చేపట్టాల్సిన వడపోత పక్రియను ఖరారు చేయనుంది. పంట రుణమాఫీ అంశంపై ఈ వారంలోనే కీలకమైన మంత్రివర్గం సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ భేటీలో రుణమాఫీ అర్హతకు సంబంధించిన విధివిధానాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఆలోచనతో ఉంది.

ఆ దిశగా ప్రయత్నిస్తున్న అధికారులు అర్హుల జాబితాలో పాస్‌బుక్, రేషన్ కార్డును పరిశీలిస్తున్నారు. ఇవి ఉన్న వాళ్లనే పరిగణలోకి తీసుకొని రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని యోచిస్తున్నారట. గతంలో రైతు బంధు ఉచ్చినట్టు ప్రజాప్రతినిధులు, ఐటీ చెల్లించే ఉద్యోగులకు రుణమాఫీ నుంచి తప్పించాలని చూస్తున్నారు. ఇప్పటికే రైతు బంధు పొందుతున్న వారిలో ఆరు లక్షల మందికి పట్టాదారు పాస్‌పుస్తకాలు లేవు. అలాంటి వారిని తప్పిస్తే రుణగ్రస్తుల సంఖ్య భారీగా తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు రేషన్ కార్డును కూడా నిబంధనల్లో పడితే ఈ సంఖ్య చాలా వరకు తగ్గుతుందని అంటున్నారు. ఐటీ చెల్లించే వాళ్లు, ప్రజాప్రతినిధులను తప్పిస్తే కూడా రుణమాఫీ లబ్దిదారుల సంఖ్య 40 లక్షలకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. ఇలా నిజంగా అవసరం ఉన్న వాళ్లకే రుణమాఫీ చేయాలని అలాంటి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రభుత్వ ఆలోచనగా ఉంది. మరోవైపు చేస్తున్న రుణమాఫీ దశల వారీగా చేస్తారనే ప్రచారం నడుస్తోంది. ఆగస్టు 15 ప్రారంభించే రుణాఫీ పక్రియలో మొదటి దశలో 50 వేలు, రెండో దశలో 75 వేలు, మూడో దశలో లక్ష తర్వాత రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని భావిసున్నారు. తెలంగాణలోని దాదాపు 70 శాతం రైతులకు లక్ష లోపే రుణం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. ముందుగా వీళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని తర్వాత మిగతా వారికి రుణమాఫీ చేయాలని చూస్తున్నారు. ఆగస్టులో రుణమాఫీ చేస్తామన్న ప్రభుత్వం అక్కడకు నెలరోజుల్లో రైతు భరోసా నిధులు విడుదల చేయాలి. వాటితోపటు రైతు బీమా, పంటల బీమాను కూడా చెల్లించాలి. దీంతో ఈ నాలుగు పథకాల కోసం 50 వేల కోట్లు సమీకరించాలి. ఇది ప్రభుత్వానికి పెద్ద పరీక్షగా చెప్పుకోవచ్చు. ప్రభుత్వం ఆలోచిస్తున్న రూల్స్ ప్రకారం రుణమాఫీ కోసం 35వేల కోట్లు, రైతు భరోసారుక పదివేల కోట్లకుపైగా బీమా పథకాల కోసం నాలుగు వేల కోట్లు అవసరం అవుతాయి.

## కథకుడు, మాటలు, పాటల రచయిత

# మల్లాది రామకృష్ణ శాస్త్రి



సనాతన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఉర్దూ నేర్చుకొని 'ఖురాన్' గ్రంథం ఆమూలాగ్రం చదివారు. క్రైస్తవ మత గ్రంథమైన 'బైబిల్'ను కూడా సమూలంగా పఠించారు. అందుకు సంబంధించిన పరీక్షలు రాసి ఉత్తీర్ణులయ్యారు. కొంతకాలం పాత్రికేయునిగా కొనసాగారు. చలనచిత్రాలకు మాటలు, పాటలు రాశారు. పరాజితునిగా కీర్తింపబడ్డారు. భారతీయ భాషలకే పరిమితం కాకుండా పాశ్చాత్య భాషలను కూడా ఔపోసన పట్టారు. కథారచయితగా గుర్తింపు పొందారు. వీరు రాసిన ఒక కథ 14 భారతీయ భాషల్లోకి అనువదించబడింది. పలు అంశాలపై పరిశీలనలు చేసి ప్రావీణ్యం సముపార్జించుకున్నారు మల్లాది రామకృష్ణ శాస్త్రి.రామకృష్ణ శాస్త్రి 1905 జూన్ 16న జన్మించారు. కృష్ణాజిల్లా రాజధానిగా కొనసాగిన మచిలీపట్నంకు దగ్గరలోని చిట్టిగూడూరు వీరి జన్మస్థలం. తల్లి కనకమ్మ, తండ్రి నరసింహశాస్త్రి. వీరిది సంపన్న కుటుంబం. రామకృష్ణశాస్త్రి అక్షరాభ్యాసం చిట్టిగూడూరులో జరిగినా, ప్రాథమిక విద్య అనంతరం మకాం మచిలీపట్నానికి మార్చారు నరసింహశాస్త్రి. కేవలం తన కొడుకును బాగా చదివించటం కోసం నరసింహశాస్త్రి ఆ నిర్ణయం తీసుకున్నారని వారి అనుయాయులు చెపుతారు. రామకృష్ణశాస్త్రి అందుకు తగ్గట్టుగా ఎక్కడా ఎదురు దెబ్బలు తినకుండా విద్యనభ్యసించారు. ప్రాథమికోన్నత విద్య నుంచి డిగ్రీ వరకు మచిలీపట్నంలోనే కొనసాగించారు. అటు తర్వాత మద్రాసు విశ్వవిద్యాలయంలో సంస్కృతాంధ్ర భాషలు చదివి యం.ఏ. పట్టా అందుకున్నారు. అనంతరం యడవల్లి సుబ్బారావు అవధాని, నోరి సుబ్రహ్మణ్య శాస్త్రి, శిష్టా నరసింహశాస్త్రిల వద్ద చేరి వేదాధ్యయనం, బ్రహ్మసూత్రాలుకు భాష్యం లాంటివి ఆకళింపు చేసుకున్నారు. పండితుడైనా, పామరుడైనా సుఖంగా జీవించటానికి మార్గాలు అన్వేషించుకోవాలి. వంశపారంపర్యంగా అంది వచ్చిన ఆస్తులను ఆరగించుకుంటూ కూర్చోవటం సంస్కారమనిపించుకోదు. అందుకే ఉద్యోగాన్వేషణలో పడ్డారు రామకృష్ణశాస్త్రి. గుంటూరు నుంచి పాములపాటి వెంకట కృష్ణయ్య "దేశాభిమాని" అనే పత్రికను నడుపుతుండేవారు. ఆ పత్రికలో సహాయ సంపాదకులుగా చేరారు. కొద్దికాలం తర్వాత స్వస్థలమైన మచిలీపట్నం వచ్చేసి ముట్నూరి కృష్ణారావు నడుపుతున్న "కృష్ణా పత్రిక"లో చేరారు. వాటిలో పని చేసింది తక్కువ రోజులే అయినా సమాజ పోకడలను ఆకళింపు చేసుకొనే అవకాశం ఏర్పడింది. పాత్రికేయునిగా చేరక ముందే రచనా వ్యాసంగం ప్రారంభించారు. 19 ఏళ్ల వయసులోనే కథలు రాయటం ప్రారంభించారు. ప్రారంభంలో కొన్ని ముద్రణకు నోచుకోకపోయినా ప్రచురితమైనవి కథారచయితగా గుర్తింపు తెచ్చాయి. ఆ గుర్తింపే పాత్రికేయునిగా కొనసాగటానికి మార్గం ఏర్పరచింది. కథా రచనలో కాలం వెళ్ళదీస్తూనే ఇతర భాషలను ఆకళింపు చేసుకోవటం ప్రారంభించారు. దేశీయ భాషలతో పాటు ఫ్రెంచి, గ్రీకు, జపనీసు, లాటిన్, చైనీస్ లాంటి పాశ్చాత్య భాషలు చదవటానికి, రాయటానికి మాత్రమే కాకుండా ఆయా భాషల్లో పాండిత్యం కూడా సముపార్జించుకున్నారు. శాస్త్రీయంగా చర్చించగల స్థాయికి రామకృష్ణశాస్త్రి ఎదిగారు. ఖగోళ, జ్యోతిష్య, వేదాంత, వ్యాకరణ, సంగీత, నాట్య, న్యాయ, అలంకార శాస్త్రాలపై పరభాషల్లో ఇమిడి ఉన్న అంశాలను ఆకళింపు చేసుకోగలిగారు. బాల్యంలో వారు చేసిన శ్రమ, కృషి ఇలా పరభాషా అవగాహనకు దారి తీసిందని వారి అభిమానులు చెబుతుండేవారు. మచిలీపట్నంలో చదువు కొనసాగించిన రోజుల్లోనే ఒక ఉర్దూ పండితుని వద్ద ఆ భాష నేర్చుకొని ముస్లిం మత గ్రంథమైన 'ఖురాన్'ను ఆమూలాగ్రం పఠించారు. అలానే క్రైస్తవ మత గ్రంథమైన 'బైబిల్'ను సంపూర్ణంగా చదవటంతో తృప్తి పడక అందుకు సంబంధించిన 'పీటర్-కేటర్' పరీక్షలు కూడా పాసయ్యారట. హిందూమత గ్రంథరాజాలైన రామాయణ, భారత, భాగవతాలు రామకృష్ణశాస్త్రికి కొట్టిన పిండిగా మారాయి. ఇలా పాండిత్య ప్రతిభ సముపార్జించుకోవటం వల్లనే తన కలాన్ని కథా రచన వైపు పరుగులెత్తించగలిగారు. సుమారు 120 కథలు రాయగా అవి నాలుగు సంపుటాలుగా ముద్రితమయ్యాయి. మన వ్యాకరణానికి తొలి మెట్లు "డు, ము, వు, లు". వాటితో ఒక కథ రాయటం అశేష ప్రజానీకాన్ని ఆకట్టుకుంది. ఆ 'డు, ము, వు, లు' కథ 14 భాషల్లోకి అనువదించబడింది. కలం కదిలించి రాసిన కథలు 120 కాగా కాగితం లేకుండా నోటి మాటల ద్వారా వెలువరించినవి వందల్లో ఉంటాయని వారి అభిమానుల అభిప్రాయం.1945 నాటికి వారి రచనా వ్యాసంగం మలుపు తిరిగింది. సినీ సంగీత దర్శకుల ద్వారా రామకృష్ణశాస్త్రి సినీ పాటల రచయితయ్యారు. కొంత కాలం వారి పేరు తెరమరుగై 'అజ్ఞాత సినీ పాటల రచయిత'గా కొనసాగారు. "చిన్నకథలు" అనే చిత్రానికి సంభాషణలు రాసి సినీ రచయితగా తెరపైకి వచ్చారు. "సువర్ణ సుందరి", "చివరకు మిగిలేది", "చిరంజీవులు", "రేచుక్క", "విప్రనారాయణ", "పల్నాటి యుద్ధం", "రాజనందిని", "దేశద్రోహులు", "టాక్సీ రాముడు", "జయభేరి" లాంటి ప్రజాదరణ పొందిన చిత్రాలకు మాటలు, పాటలు కూడా రాసి తెలుగు చలనచిత్ర ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఈ చిత్రాలలోని పాటలు కొన్ని ఇప్పటికీ ప్రజల నోళ్ళలో నానుతోనే ఉంటాయి. తక్కువ వ్యవధిలో ఎక్కువ పాటల రచయితగా గుర్తింపు పొందారు. అకాలమరణం చెందకుండా ఉంటే మరెన్నో అపురూప చిత్రాలకు రచనలు అందించి ఉండేవారని చలనచిత్రసీమ ప్రముఖులు అభిప్రాయపడుతుంటారు.రామకృష్ణశాస్త్రి పాత్రికేయునిగా కొనసాగుతున్న కాలంలో "చలువ మిరియాలు" శీర్షిక ద్వారా సున్నితమైన విమర్శలు చేసి సమాజానికి చురకలు అంటించేవారు. "నా కవిమిత్రు" అనే శీర్షిక ద్వారా సమకాలీన కవుల, పండితులను గురించి బహుళంగా వివరించే వారు. ఆ రోజుల్లో ఆయన రాసిన వ్యాసాలు నేటికీ అనన్య సామాన్యంగా దర్శనమిస్తాయని చెపుతారు. ఛందోబద్ధమైన కవిత్వంతో పాటు, యక్షగానాలు, ద్విపదలు, నవలలు, వ్యాసాలు, విమర్శనలు, గేయాలు, నాటకాలు తదితర గ్రంథాలకు పీఠికలు రాయటంలో సిద్ధహస్తులనిపించుకున్నారు. "మధ్యాక్కర", "చెంగల్వ", "ముని", "గోరింట", "కణ్వాశ్రమం", "తపస్విలోకం", లాంటి కథలు తెలుగు కథా చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని పలువురు ప్రశంసిస్తుంటారు. "తెలుగు నుడికి గుడి" అనే పొగడబడిన మల్లాది రామకృష్ణశాస్త్రి 1965 సెప్టెంబరు 12న స్వర్గస్తులయ్యారు.

దాసరి ఆళ్వారస్వామి

# నోటిపై అదుపు మంచికి మధుపు

నోరు మంచిదైతే ఊరు మంచిదనే సామెత అక్షర సత్యం మానవ శరీరంలో నాలుక చిన్నదే మన నాలుక మన మంచి తనానికి దుష్ట స్వభావానికి వాహిక నోరు జారితే తిరిగి తీసుకోలేము అనవసర తగాదాలు కొట్లాటలు చిలికి చిలికి గాలి వానలా మారిఒకరిని ఒకరు హతమార్చుకునే సంస్కృతి రాజ్యమేలుతుంది మాట తప్పని వాడు తనను తాను రక్షించుకుంటాడు నిప్పు రవ్వ చిన్నదైనా గాలికి ఎగిరి అడవిని తగుల బెడుతుంది నాలుక కూడ అగ్నిలాంటిదే నాలుక చిన్నదే అయిన మన పాపములను పెంచుతుందిఅబద్ధపు మాటలు అవాస్తవాలు వంకర మాటలు అసత్యాలు కల్లిబొల్లి మాటలతో కలహాలు కుట్రలు కుయుక్తులు హత్యలు శాంతి తరిగి



హింసోన్మాధం పెరిగి అభివృద్ధి మందగించి సామరస్యం సంఘీభావం తగ్గి ప్రగతి పురోగతి మందగిస్తుంది ఒకే నోటి నుండి శుభ వచనాలు శాపనార్థాలు పలుకుతాం ఒకే నీటి బుగ్గలోంచి ఉప్పు నీరు మంచినీరు రావు ఒకే నోటి నుండి శుభాలు శాపాలు పలుకుతాం పొగడ్తలు తెగడ్తలు ఖండనలు ధంధనలు జాలు వారుతాయి నోటి నుండి మంచి మాటలు పలుకుదాం చెడు పలుకుండ నోటిని అదుపులో ఉంచుదాం మంచి మాటల పూతోటలో మమత మానవీయత వికాసంతో నోటి పై అదుపు మంచికి మధుపు.

నేదునూరి కనకయ్య

# నేడు నిర్జల ఏకాదశి??

నిర్జల ఏకాదశిని వనవాసకాలంలో భీముడు ఆచరించాడు. నీటిని సైతం తీసుకోకుండా ఉపవాసం చేయడం వల్ల దీనికి నిర్జల ఏకాదశి అని పేరువచ్చింది. సంధ్యావందనాదులు చేసే సమయంలో ఆచమనం చేసేటప్పుడు తప్ప జలాన్ని తాకకూడదు. జ్యేష్ఠమాసంలోని శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వస్తుంది. మార్కండేయ పురాణం, విష్ణుపురాణాల ప్రకారం ఈ ఏకాదశిని ఆచరించినవారికి సర్వపాపాల నుంచి విముక్తి లభిస్తుంది.

**నిర్జల ఏకాదశీ వ్రత మహిమ??**

జ్యేష్ఠమాసంలో శుక్లపక్షంలో వచ్చే నిర్జల ఏకాదశి వర్ణనం బ్రహ్మవైవర్త పురాణంలోని వ్యాసదేవభీమసేనసంవాదంలో కనబడుతుంది. భీమసేనుడు ఒకసారి మహాముని వ్యాసదేవుని ఇలా అడిగాడు. "ఓ మహామునీ! నా విన్నపం వినండి. నా జ్యేష్ఠ సోదరుడు ధర్మరాజు, తల్లి కుంతీదేవి, సోదరులైన అర్జుననకులసహదేవులు, ద్రౌపది ఏకాదశి రోజున ఏదీ తినరు నేను కూడ ఏకాదశి రోజున ఉపవాసం చేయాలని వారందరు, ముఖ్యంగా ధర్మరాజు ఎప్పుడూ చెబుతుంటారు. ఏకాదశి రోజున ఉపవాసం అనేది శాస్త్రాలలో చెప్పబడినదని నాకు తెలిసినప్పటికిని ఆకలిని నేను భరించలేను కనుక ఉపవాసం చేయడం నాకు సాధ్యం కాదని నేను వారికి చెబుతుంటాను. నేను నా శక్త్యానుసారం దానమివ్వగలను, యథావిధిగా కేశవుని అర్చించగలనుబీ కాని ఉపవాసం మాత్రం చేయలేను. కాబట్టి ఉపవాసం లేకుండ ఏకాదశిఫలాన్ని నేనెట్లా పొందగలనో నాకు ఉపదేశించ వలసింది". భీమసేనుని ఈ పలుకులను విన్న వ్యాసదేవుడు అతనితో "భీమా! నీవు స్వర్గలోకాలకు వెళ్ళాలనుకుంటే, నరకలోక వాసాన్ని తప్పించుకోవాలంటే ప్రతీనెల రెండు ఏకాదశి దినాలలో తప్పక ఉపవాసం చేయాలి" అని అన్నాడు. అపుడు భీముడు వ్యాసునితో "మహామునీ! ప్రతీ సంవత్సరం 24 ఏకాదశి దినాలలో ఉపవాసం చేయడం నాకు అసాధ్యం. ఆకలిని నేను క్షణకాలం కూడ భరించలేను. వృకమనే జఠరాగ్ని నా కడుపులో ఎప్పుడూ ఉంటుంది. కేవలం అతిభోజనం ద్వారానే అది చల్లారుతుంది. అయినా అతి ప్రయత్నంతో నేను సంవత్సరంలో ఒక రోజు ఉపవాసం చేయగలను. కాబట్టి ఇహపరాలలో శుభాన్ని పొందడానికి నేను ఆచరించగలిగే వ్రతాన్ని నాకు ఉపదేశించండి" అని అన్నాడు. దానికి వ్యాసదేవుడు పలుకుతూ "రాజా! వేదనియమాలను గురించి, మానవుల కర్తవ్యాలను గురించి ఇదివరకే నీవు నా నుండి విన్నావు. కాని కలియుగంలో ప్రతియొక్కరునియమనిబంధనలను పాటించలేరు. కాబట్టి మహోన్నత ఫలితాలను సాధించగలిగే ఉదాత్తమైన పద్ధతిని నేను నీకు చెబుతాను. ఇది సమస్త పురాణసారం. శుక్ల, కృష్ణ పక్షాలలో వచ్చే ఏకాదశి దినాలను పాటించేవాడు ఎన్నడును నరకానికి పోడు" అని అన్నాడు. వ్యాసదేవుని మాటలను విన్న పరమబలశాలి యోధుడైన భీమసేనుడు భయంతో ఆశ్వత్థవృక్ష ఆకులాగా వణకిపోయి ఆయనతో "మహామునీ! నేనేం చేసేది? సంవత్సరమంతా నెలకు రెండుసార్లు పూర్తిగా ఉపవాసం చేయడం నాకు అసాధ్యం. కనుక హే ప్రభూ పరమపుణ్యమైనట్టి వ్రతాన్ని, దానిని అనుసరించడం ద్వారా నేను అనేకఫలితాలను పొందే పద్ధతిని దయతో నాకు ఉపదేశించండి" అని అన్నాడు. భీముని మాటలకు బదులుగా వ్యాసదేవుడు ఇలా అన్నాడు. "జేష్ఠమాసం శుక్లపక్షంలో సూర్యుడు వృషభరాశిలో గాని, మిథునరాశిలో గాని ఉన్నప్పుడు వచ్చే ఏకాదశి పేరు నిర్జల ఏకాదశి. ఆ ఏకాదశిరోజు మనిషి పూర్తి ఉపవాసాన్ని పాటించాలి. మంచినీళ్ళైనా త్రాగరాదు. ఆ రోజు ఆచమనం చేసినపుడు ఆవగింజ లేదా బంగారు కణిక మునిగేటంత జలంతో మాత్రమే ఆ కార్యాన్ని పూర్తిచేయాలి. అంత స్వల్పజలాన్ని అరచేతిలో వేసికొని గోకర్ణాన్ని తాకే విధంగా దానిని పట్టుకోవాలి. అంతకంటే ఎక్కువ గాని, తక్కువ గాని జలాన్ని త్రాగితే అది సురాపానంతో సమానమౌతుంది. ఆ ఏకాదశి రోజు ఏదీ తినకూడదు. లేకపోతే వ్రతభంగమవుతుంది. ద్వాదశిరోజు సూర్యోదయం వరకు మంచినీళ్ళైనా త్రాగకూడదు. మనిషి ఈ విధంగా ఈ ఏకాదశిని నిర్జలంగా పాటిస్తే సంవత్సరంలోని అన్ని ఏకాదశిలను పాటించిన ఫలాన్ని పొందగలుగుతాడు". "ద్వాదశిరోజు తెల్లవారుజామున అతడు స్నానం చేసి బంగారాన్ని, జలాన్ని బ్రాహ్మణులకు దానం ఇవ్వాలి. తరువాత అతడు బ్రాహ్మణులతో కలిసి ఆనందంగా భోజనం చేయవచ్చును". "భీమసేనా! ఈ ఏకాదశిని పాటించడం ద్వారా వచ్చే పుణ్యాన్ని ఇపుడు విను. ఈ ఏకాదశిని పాటించడం ద్వారా సంవత్సరంలోని అన్ని



ఏకాదశిలను పాటించిన ఫలం దక్కుతుంది. శంఖ చక్రగదా పద్మధారియైన విష్ణు భగవానుడు ఒక సారి నాతో పలుకుతూ "సర్వధర్మాలను విడిచి నాకు శరణాగతుడై ఈ నిర్జల ఏకాదశిని పాటించే వ్యక్తి నాకు అత్యంత ప్రియమైనవాడు. అతడు నిశ్చయంగా సకల పాపవిముక్తుడౌతాడు. దానం చేయడం ద్వారా ఎవ్వరును పరమగతిని పొందలేరు. స్మార్తవిధిని అనుసరించడం ద్వారా ఎట్టి లాభాన్ని పొందలేరు. నిజానికి దోషదూషితమైన కలియుగంలో వైదిక ధర్మనియమాలు లుప్తమై ఉంటాయి" అని అన్నాడు. వాయునందనా! ఇంతకన్న నీకు చెప్పేదేమున్నది? ఏకాదశి రోజులలో భోజనం నిషేధించబడింది. నిర్జల ఏకాదశి రోజు జలపానం కూడ నిషేధించబడింది. ఈ ఏకాదశిని పాటించడం ద్వారా మనిషి సకలతీర్థక్షేత్ర దర్శన పుణ్యాన్ని పొందుతాడు. అటువంటి వ్యక్తికి మరణ సమయంలో భీకరాకారులైన యమదూతలు కనబడరు. దివ్యరూప ధారులైన విష్ణుదూతలు వచ్చి అతనిని విష్ణులోకానికి తీసికొనిపోతారు. ఈ ఏకాదశీ వ్రతం తరువాత జలాన్ని, గోవులను దానం చేసేవాడు సకల పాపవిముక్తుడౌతాడు. మిగిలిన పాండవులు ఈ ఏకాదశీ మహిమను వినినంతట దానిని శ్రద్ధతో పాటించాలని దృఢంగా నిశ్చయించుకున్నారు. ఆ రోజు నుండి భీమసేనుడు నిర్జల ఏకాదశిని పాటించడం ఆరంభించాడు. అందువలననే ఇది పాండవనిర్జలఏకాదశి లేదా భీమసేన ఏకాదశి అని ప్రసిద్ధి చెందింది. ఈ ఏకాదశిని పాటించడం ద్వారా సుమేరు పర్వతమంతటి లేదా మందర పర్వతమంతటి పాపమైనా భస్మమైపోతుంది. రాజా! ఈ నిర్జల ఏకాదశి రోజు చేసే తీర్థస్నానం, దానం, వేదమంత్రోచ్ఛారణం, యజ్ఞనిర్వహణం వంటి పుణ్యకార్యాలు నశింపులేనివిగా అవుతాయని శ్రీకృష్ణుడే ప్రకటించాడు. ఈ ఏకాదశి మహిమను భక్తితో చదివేవాడు లేదా వినేవాడు వైకుంఠ లోకానికి వెళతాడు. ప్రతిపదతో కలిసినట్టి అమావాస్య వ్రతాన్ని పాటించడం ద్వారాను, సూర్యగ్రహణ సమయంలో పితృతర్పణముల ద్వారాను లభించే ఫలం కేవలం ఈ ఏకాదశి మహిమను వినడం చేత కల్గుతుంది.

సేనాధిపత్యం రమేష్

# అన్న క్యాంటీన్లు త్వరలో ప్రారంభిస్తాం

## పశ్చిమ శాసనసభ్యులు సుజనాచౌదరి



**విజయవాడ పశ్చిమ, జూన్ 17, (ఆంధ్రపత్రిక) :** పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను త్వరలో ప్రారంభిస్తునట్లు పశ్చిమ ఎమ్మెల్యే వై.సుజనా చౌదరి ప్రకటించారు. పేద ప్రజల ఆకలికి ఇచ్చేందుకు అప్పటి టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను కక్షపూరితంగా వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు. సోమవారం 42 డివిజన్‌లో ఉన్న అన్న క్యాంటీన్ భవనాన్ని పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి పరిశీలించారు. అన్న క్యాంటీన్ భవనాన్ని పరిశీలించి అన్న క్యాంటీన్ ప్రారంభించి ప్రారంభించేందుకు కావలసిన ఏర్పాట్లు గురించి చర్చించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటి వైసిపి ప్రభుత్వం కక్షపూరితంగా, టిడిపి ప్రభుత్వం ప్రారంభించిన అన్న క్యాంటీన్లను రద్దుచేసి, వాటిలో కొన్నింటిని గ్రామ సచివాలయాలుగా మార్చిందని తెలిపారు. పేదల ఆకలి తెచ్చేందుకు మళ్లీ అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అందుకు కావలసిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అన్న క్యాంటీన్ సందర్శించిన వారిలో టిడిపి నాయకులు యేదుపాటి రామయ్య, వల్లభనేని ప్రసన్న లక్ష్మి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్నకు అరుదైన గౌరవం



**మైలవరం, జూన్ 17 (ఆంధ్రపత్రిక):** ఈనెల 20 21 తేదీలలో ఢిల్లీ లో నీతి అయోగ్ ఆధ్వర్యంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ నందు జరిగే ట్రైనింగ్ నీడ్ అసిస్టెంట్ శిక్షణా తరగతులకు ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సెక్రెటరీ గిరిజా శంకర్ ఆదేశాలు జారి చేసారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపీపీ పాలడుగు జ్యోత్స్నకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అధ్యక్షురాలు పాలడుగు జ్యోత్స్న కు అరుదైన గౌరవం దక్కింది. ఈనెల 20,21 తేదీలలో ఢిల్లీలో నీతి అయోగ్ ఆధ్వర్యంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ నందు రెండు రోజులపాటు జరిగే శిక్షణ తరగతులకు ఆమె ఆంధ్రప్రదేశ్ నుంచి హాజరుకానున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సీఎంఓ సెక్రెటరీ గిరిజ శంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. రెండు రోజులపాటు శిక్షణ తరగతులకు హాజరై ఆమె ఆ విషయాలను ఆంధ్రప్రదేశ్ లో తెలియజేయనున్నారు. తనపై నమ్మకం ఉంచి శిక్షణా తరగతులకు ఆంధ్రప్రదేశ్ నుంచి తన ఒక్కరినే ఎంపిక చేయడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పాలడుగు జ్యోత్స్న కృతజ్ఞతలు తెలిపారు.

# బక్రీద్ ప్రార్ధనల్లో ఎమ్మెల్యే సుజనాచౌదరి



**విజయవాడ పశ్చిమ, జూన్ 17, (ఆంధ్రపత్రిక) :** బక్రీద్ పండుగ సందర్భంగా పశ్చిమ నగర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులకు పశ్చిమ శాసనసభ్యులు ఎమ్మెల్యే సుజనా చౌదరి శుభాకాంక్షలు తెలియజేశారు. భవానిపురంలోని ఈద్గామహల్ లో ప్రార్ధనలలో ఆయన పాల్గొని ప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుజనాచౌదరి మీడియాతో మాట్లాడుతూ పశ్చిమ నగరాన్ని కులమతాలకు అతీతంగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పశ్చిమ నగరంలో యువతకు కావలసిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలన్నారు. అందుకు కావలసిన విధంగా ప్రణాళిక ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం నాయకులు ఎం.ఎస్ బేగ్ మాట్లాడుతూ హజ్ యాత్రికులకు,మెరుగైన రాయితీ ప్రకటిం చారని అన్నారు. ముస్లింలకు అండగా ఉండేది టిడిపి ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షు డు అడ్డూరి శ్రీరామ్ ,మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, టిడిపి ,బిజెపి ,జనసేన నాయకులు నాయకులు పాల్గొన్నారు.

# కొంకెపూడి శివాలయంలో పూజల నిర్వహించిన కాగిత



**పెడన ,జూన్ 17 (ఆంధ్రపత్రిక):** పెడన నియోజకవర్గం పెడన రూరల్ మండలం కొంకేపూడి గ్రామంలో శివాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించిన పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్.అనంతరం ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా దర్గాలో ప్రార్ధనలో పాల్గొన్న కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన ,జూన్ 17 (ఆంధ్రపత్రిక):** పెడన టౌన్ నందు ఈద్ దర్గా దగ్గర బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన పెడన నియోజక వర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేసేందుకు కృషి

## సీఎం చంద్రబాబు నాయుడుకి వినతిపత్రం సమర్పించి, ప్రాజెక్టును పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



**మైలవరం, జూన్ 17 (ఆంధ్రపత్రిక):** మెట్టప్రాంత రైతుల చిరకాల స్వప్నమైన చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. గోదావరి జలాలను ఎత్తిపోసి ఏలూరు, పశ్చిమగోదావరి, ఉమ్మడి కృష్ణాజిల్లా మెట్టప్రాంతాలకు సాగు, తాగునీటిని అందించేందుకు ఉద్దేశించిన చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు సోమవారం పరిశీలించారు. ముందుగా పోలవరం ప్రాజెక్టు సందర్శన సందర్భంగా గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడుకి చింతలపూడి ఎత్తిపోతల పథకం త్వరగా పూర్తి చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో విభజింపబడిన ఏపీలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ మూడవ జోన్ కు సాగర్ జలాలు పూర్తిగా అందకపోవటంతో దానికి ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలను చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి కృష్ణాజిల్లా మెట్ట ప్రాంతానికి తీసుకురావడానికి రూ. 4,909 కోట్లు మంజూరు చేశారన్నారు. ఈ పథకానికి 2019 నాటికి రూ. 4000 కోట్లకు పైగా ఖర్చు చేసి సుమారు 90 శాతం పూర్తి చేయటం జరిగిందని అన్నారు. ఈ పథకం పూర్తి చేయకపోవడంతో రైతులతో పాటు, వ్యవసాయంపై ఆధారపడిన ఎంతోమంది ఇప్పటికే తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ముఖ్యంగా ఈ పథకంతో ఉమ్మడి కృష్ణా జిల్లాలోని తిరువూరు, మైలవరం, నూజివీడు, గన్నవరం, నందిగామ ఈ ఐదు నియోజకవర్గాలలో 18 మండలాలకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని అన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని మూడవ జోన్ లో ఉన్న 2.36 లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అంది ఆయకట్టు స్థిరీకరించబడుతుందన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కోరుతూ సీఎం నారా చంద్రబాబునాయుడుని కోరినట్లు వెల్లడించారు. ఎన్డీఏ మహాకూటమి, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఇంటి ముంగిటకు కిరాణా సౌకర్యం తెచ్చిన అమేజాన్ ఫ్రెష్ బీ భారతదేశంలో 1300 పట్టణాలకు విస్తరణ

**అమేజాన్ ఫ్రెష్ ఒక సంవత్సరంలో దేశవ్యాప్తంగా తన చేరికను రెట్టింపు చేసింది - 1300 పట్టణాల్లోని కస్టమర్స్ ఉత్తమ నాణ్యత గల పండ్లు, కూరగాయలు, గొప్ప ఆదాలు, మరియు విస్తృత శ్రేణి కిరాణా ఎంపికను వారు ప్రాధాన్యతనిచ్చిన వేళల్లో డెలివరీలను ఆనందిస్తారు**



**నెల్లూరు, జూన్ 17 (ఆంధ్రపత్రిక):** పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్స నల్ కేర్, మరియు పెట్ ఉత్ప త్తులు, ఇతర నిత్యావసరాలు వంటి తడి మరియు పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్-బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమే జాన్ ఫ్రెష్ 1300 నగరాలకు విస్తరించినట్లు ప్రకటించిన అమే జాన్ ఇండియా. అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు మరియు కూర గాయలను 11,000కి పైగా రైతుల నుండి సేకరిస్తారు మరియు '4-స్టెప్ నాణ్యతా తనిఖీ' ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారు. అంబాలా, ఔరంగాబాద్, హోషియార్ పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 1300 నగరాల్లో కస్టమర్స్ గొప్ప ఆదాలు ఆనందిస్తారు మరియు ఇతరులు తమ వారపు/నెలవారీ బాస్కెట్ ను రూపొందిస్తున్నప్పుడు అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ మరియు బ్యాంక్ భాగస్వాముల నుండి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారు. శ్రీకాంత్ శ్రీ రామ్, డైరెక్టర్, అమేజాన్ ఫ్రెషన్ ఇన్ ఇలా అన్నారు, "అమేజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్ ను పునః రూపుదిద్దుతోంది. భారతదేశంలో 130 పట్టణాల్లో మా కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి మరి యు నిత్యావసరాలు తెస్తాం. కస్టమర్స్ కు సేవలు అందించడానికి మా విస్తరణ మరియు దృష్టి కేంద్రీకరణలు మా నిబద్ధ తను ప్రదర్శిస్తాయి మరియు తాజా ఉత్పత్తి నాణ్యతా ఉత్పత్తులపై. మరియు నిత్యావసరాల కోసం ఉత్తమమైన ఆన్ లైన్ షాపింగ్ అనుభవాన్ని వారికి అందిస్తాము. ఇంకా, కస్టమర్స్ క్యాష్ బాక్, ఆఫర్స్, మరియు బ్యాంక్ డిస్కౌంట్స్ నుండి ప్రయోజనాలు పొంద వచ్చు, తమ ప్రతి కొనుగోలుకు విలువను చేరుస్తుంది." అమేజాన్ ఫ్రెష్ కిరాణా సరుకుల కోసం amazon.in పై ప్రత్యేకమైన యా ప్-ఇన్-యాప్ తో సులభమైన షాపింగ్ అనుభవాన్ని మరియు తరచుగా షాపింగ్ చేసిన వస్తువులు చెక్ అవుట్ సమయంలో మర్చిపోకుండా వ్యక్తిగత విడ్ గెట్స్, బై గైన్ ఆప్షన్, మరియు రిమైండర్స్ వంటి సౌకర్య వంతమైన ఫీచర్స్ అందిస్తుంది.

కస్టమర్స్ సులభమైన ఎంపిక మరియు నేవిగేషన్ ను ఇష్టపడతారు, మరియు ఇటీవల ప్రారంభించిన మ్యాంగో స్టోర్, సమ్మర్ స్టోర్, ఐపీఎల్ స్టోర్ మొదలైన వివిధ ఇతివృ త్తాల స్టోర్స్ మరియు కార్యక్రమాలు ఉన్నత నాణ్యత గల కిరాణా సరు కుల యొక్క పూర్తి ఎంపికలో ఉత్తమమైన విలువను అందిస్తాయి. వ్యక్తిగత విడ్ గెట్స్, బై అగైన్ ఆప్షన్, సేవ్ చేసిన ప్రాధాన్యతలు మరియు ఇంకా ఎన్నో ఫీచర్స్ అమేజాన్ ఫ్రెష్ పై షాపింగ్ చేయడానికి సౌలభ్యం మరియు సౌకర్యంతో కస్టమర్స్ కు సహాయపడతాయి. ప్రతి నెల 1 నుండి 7 వరకు సూపర్ వేల్యూ డేస్ తో కస్టమర్స్ తమ నెలవారీ బాస్కెట్ ను విలువతో రూపొందించుకోవచ్చు.

# బాపట్ల ఫోటో గ్రాఫర్స్ నూతన కార్యవర్గం



**బాపట్ల జూన్ 17 (ఆంధ్రపత్రిక) :** బాపట్ల ఫోటో గ్రాఫర్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. సోమవారం స్థానిక టౌన్ హాల్ నందు ఫోటోగ్రాఫర్స్ నూతనంగా అసోసియేషన్ ఏర్పాటు చేయటం జరిగింది. ఈ అసోసియేషన్ లో బాపట్ల పట్టణ ఫోటోగ్రాఫర్స్ తో చుట్టుప్రక్కల గ్రామాల ఫోటోగ్రాఫర్స్ ను అసోసియేషన్ లో సభ్యులుగా చేర్చుకోవటం జరిగింది. నూతన అసోసియేషన్ ను భావపురి ఫోటోగ్రాఫర్స్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ గా నిర్ణయించటం జరిగింది. అసోసియేషన్ గౌర అధ్యక్షులుగా వాహిని ప్రసాద్, పి .వి .యస్ నాగరాజు , అధ్యక్షు లుగా ,కే . సిదార్ధ రెడ్డి , ఉపాధ్యక్షులు ,ఆదిశేషు , కార్యదర్శి , యస్ .కే జాని , సహాయ కార్యదర్శి , డి.నాగేశ్వరావు , కోశాధికారి , యన్ .శ్రీనివాసరావు లను ఎన్నుకోవటం జరిగింది .

# పి పి డి కాలనీ ఈద్గాలో బక్రీద్ పర్వదిన ప్రార్ధనలు

## ఐపిడి కాలనీ ఈద్గాలో ప్రార్ధనలు నిర్వహిస్తున్న మీర్ అబ్బాస్ అలీ తదితరులు



**గుంటూరు, జూన్ 17( ఆంధ్రపత్రిక ):** త్యాగానికి ప్రతీక బక్రీద్ అని ఐ పి డి కాలనీ ఈద్గా అధ్యక్షులు మీరు అబ్బాస్ అలీ పేర్కొన్నారు. సోమవారం స్థానిక సంగడిగుంట ఐపీడీ కాలనీ ఈద్గా లో పవిత్ర బక్రీద్ పర్వదిన సందర్భంగా పెద్ద ఎత్తున ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మీరు అబ్బాస్ అలీ మీడియాతో మాట్లాడుతూ గత 30 సంవత్సరాల గా ఈద్గాను అభివృద్ధి పరుచుకుంటూ వస్తున్నామన్నారు. దాతల సహకారంతో ఈద్గా ను మరింత అభివృద్ధి దిశగా కృషి చేస్తామన్నారు. తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుల మోహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో షామియనాలు, కార్పెట్ లు,కూలర్ లు,వాటర్ డ్రమ్ములు,మినరల్ వాటర్ ఏర్పాటు చేశారని తెలిపారు. మాకు సహకరించిన ఎమ్మెల్యే నసీర్ కు ఈద్గా కమిటీ తరపున అధ్యక్షులు మీర్ అబ్బాస్ అలీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ సభ్యులు,టీడీపీ రాష్ట్ర మైనారిటీ జనరల్ సెక్రెటరీ షేక్ కరిముల్ల తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్‌ను కలసిన కూనంనేని వెంకటరమణ



**గుంటూరు , జూన్ 17( ఆంధ్రపత్రిక ):** తెలుగుదేశం పార్టీ జిల్లా సీనియర్ నాయకురాలు కూనంనేని వెంకటరమణ సోమవారం మంగళగిరిలో రాష్ట్ర మానవ వనరులు, ఐటి శాఖ మాత్యులు నారా లోకేష్ బాబుకు పూల బొకే ను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకురాలు వెంకటరమణ మాటాడుతూ 5 సంవత్సరాల అంధకార, మూర?, అవినీతికర పాలన నుండి రాష్ట్రం వెలుగులోకి వచ్చిందని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన అనాలోచిత నిర్ణయాలతో రాజధాని లేని రాష్ట్రంగా మార్చి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నవ్యాంధ్ర ప్రదేశ్ రథసారథి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి జాతీయ చిత్రపటంలో మొదటి స్థానంలో నిలిచేలా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని కోరారు.

# చాలా కష్టపడుతున్నావ్ కీపీటప్ హరి

## జనసేన నేత ఆళ్ళ హరిని ఆశీర్వదించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్



**గుంటూరు , జూన్ 17( ఆంధ్రపత్రిక ):** జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లటంలోనూ, మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లోనూ చాలా కష్టపడ్డావ్ కీపీటప్ హరి అంటూ జనసేన రాష్ట్ర నేత, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరిని ఆశీర్వది ంచారు. నాదెండ్ల మనోహర్ కు మంత్రి పదవి వచ్చిన నేపథ్యంలో ఆయనను ఆళ్ళ హరి దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్మా ట్లాడుతూ ఇలాగే కష్టపడుతూ ముందుకు నడువు మంచి భవిష్యత్తు ఉంటుందంటూ నాదెండ్ల మనో హర్ ఆళ్ళ హరి భుజం తట్టి ప్రోత్సహించారు. పవన్ కల్యా ణ్ ఆశయాలు చాలా గొప్పవన్నారు. పవన్ ఆలోచన లు మొత్తం సమాజం, దేశం గురిం చేనని ఆయన బాటలో నడవటం అందరికి గర్వకారణంమన్నారు. కూటమి నేతృత్వంలో రాష్ట్రంలో మంచి విప్లవాత్మక మార్పు లు రానున్నాయన్నారు. ప్రజలు మనమీద ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహించేలా జనసేన శ్రేణులు మరింత కృషి చేయాలని నాదెండ్ల మనోహర్ అన్నారు. కార్యక్రమంలో నరాలశెట్టి సీతారామయ్య, దళవాయు సుబ్రహ్మణ్యం, అత్తోట మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులపై వేధింపులపై ప్రభుత్వ యంత్రాంగాలు తక్షణ స్పందించాలి నిందితులను కఠినంగా శిక్షించాలి

## రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కౌన్సిల్ మెంబర్ చాగంరెడ్డి పరమేశ్వర రెడ్డి



**గుంటూరు , జూన్ 17: ( ఆంధ్రపత్రిక ):** భారతీయ సమాజంలో ఉమ్మడి కుటుంబాల వ్యవస్థ అంతరించిపోతున్న నేపథ్యంలో కొడుకులు కూతుళ్ళ పై ఆధారపడ్డ వయావృద్ధులను అనేక కారణాలతో ఇటీవల వేధించటం బాగా పెరిగిపోయిందని వారిపై అమానుషంగా దాడి చేసి చంపటం సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవాలని ఇటువంటి సంఘటనలపై తక్షణం ప్రభుత్వ యంత్రాంగాలు స్పందించి నిందితులను అరెస్టు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా తక్షణం విచారణ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ చాగంరెడ్డి పరమేశ్వర రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఓవర్ బ్రిడ్జి రైల్వే బ్యారెక్స్ వద్దగల రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఇటీవల అనంతపురం లో మామ గారిపై కోడలు దారుణంగా కొట్టి హింసించిన ఘటనను ఖండిస్తూ సమావేశం నిర్వహించారు. సభకు జిల్లా అధ్యక్షులు బైసాన్ని కైలాస్ నాథ్ అధ్యక్షులు వహించగా ముఖ్య సలహాదారు వల్లూరి సదాశివరావు మాట్లాడుతూ శతాబ్దాల పాటు విలువలతో కూడిన భారతీయ సమాజంలో వస్తున్న మార్పులు బాధాకరమన్నారు. వయావృద్ధుల అనుభవాలను స్వీకరించి ముందుకు నడిపే సమాజం అభివృద్ధి పథంలో పయనిస్తుందని చెప్పారు. స్వార్థంతో వయావృద్ధులను వేధించే కుటుంబ సభ్యులు తిరిగి వారికి అటువంటి సంఘటనలే ఎదురు కావచ్చని సంగతి గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు ఎఎంజి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ త్వరలో జిల్లా కలెక్టర్ ను కలిసి వృద్ధుల వేధింపుల చట్టాలను కఠినంగా అమలు చేసేలా జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించాలని కోరనున్నట్లు తెలియజేశారు. అనంతరం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రదర్శనగా స్థానిక బ్రాడీపేట అంబేద్కర్ కూడలి వద్ద బ్యానర్ పట్టుకొని వృద్ధులపై వేధింపులు సిగ్గు సిగ్గు, వృద్ధులపై దాడులను అరికట్టాలి, వృద్ధులను వేధించిన వారిని తక్షణం అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి అంటూ నినాదాలు ఇచ్చారు. కార్యక్రమంలో విశ్రాంతి ఆర్టీసీ నాయకులు వరప్రసాద్, నాగేందర్ రెడ్డి, రాంబాబు, కే కామేశ్వరరావు, మురళీ కృష్ణమూర్తి, సుబ్బారావు, చావా రమేష్ పాల్గొన్నారు.

# సమర్ధవంతమైన నాయకుడు సారధి



**ఆగిరిపల్లి ,జూన్ 17 (ఆంధ్రపత్రిక):** ఉమ్మడి కృష్ణా జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయి రాజకీ యాల్లో ఒక ప్రత్యేకత చాటుకున్న, నిరంతరం అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటూ పని చేసే వ్యక్తి, నూజివీడు నియోజకవర్గమును అభి వృద్ధి పరచగల సమర్థవంతమైన నాయకుడు, నూజివీడు నియోజకవర్గ , ఎన్డీఏ ఉమ్మడి నాయకుడు కొలుసు పార్థ సారథి రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి వర్యులు గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరు మరిన్ని ఉన్నతమైన పదవులను అందుకోవాలని మన స్ఫూర్తిగా కోరుకుంటూ కొలుసు పార్థ సారథి ,,బర్మ ఫణి బాబు నాయకత్వ వర్థిత వర్ధిల్లాలని , ఆగిరిపల్లి మండలంను అభివృద్ధి చేయాలని ఆగిరిపల్లి జనసేన అధ్యక్షుడు ముక్కు మహేష్ తెలిపారు.

# టీటీడీలోని విభాగాలపై ఇఓ శ్యామలరావు సమీక్ష







**తిరుమల, జూన్ 17 ( ఆంధ్రపత్రిక ):** టీటీడీ ఇఓ జె.శ్యామలరావు సోమవారం అన్ని విభాగాధి పతులతో సమగ్రంగా సమీక్షించారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో జెఇఓలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహ కిషోర్‌తో పాటు టీటీడీ ఉన్నతాధి కారులతో ఇఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, సంతృప్తి చెందేలా సేవలు అందించాల న్నారు. దర్శనం, వసతి, నాణ్యమైన అన్నప్రసాదాలు, పారిశుధ్యం, ఇతర సౌకర్యాలను అత్యున్నతంగా అందించడం మనందరి బాధ్యత అన్నారు. ఆదివారం తన తనిఖీలో పరిశీలిం చినప్పుడు, భక్తుల నుండి అందిన అభిప్రాయాలు, వారి అంచనాల ను చేరుకోవడానికి మనమందరం ఇంకా కృషి చేయాల్సిన అవసరం ఉంది " అని ఇఓ అధికారులకు పిలుపునిచ్చారు. ప్రతి విభాగంలో చెక్ లిస్ట్, టైమ్‌లైన్, ఫీడ్‌బ్యాక్ యంత్రాంగం ఏర్పాటు చేయడంతో పాటు, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌లను (ఎస్ఓపి)సిద్ధం చేయాలని ఆయన జెఇఓను ఆదేశించారు. దర్శనం, ఆన్‌లైన్ కోటా విడుదల, ఆలయానికి సంబంధించి సేవా టిక్కెట్లు, రిసెప్షన్ విభాగంలో వసతి విధానాలు మరియు ఇంజనీరింగ్ పనులపై సంబంధిత అధికారులతో ఈవో సుదీర్ఘంగా సమీక్షించారు.ఇఓ తనిఖీలు అంతకు మునుపు టిటిడిఈఓ ముళ్ళకుంట ప్రాంతంలోని వసతి గృహాలు, లడ్డు కౌంటర్లను తనిఖీ చేసి భక్తుల నుండి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విబిసి సిఇఓ షణ్ముఖ్ కుమార్, ఎఫ్ఎసిఏఓ బాలాజీ, డిఎల్ఓ వీరరాజు, సిఇ నాగేశ్వరరావు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## రెవిన్యూ శాఖ మంత్రి జననేత అనగానికి

# జన నీరాజనాలు



**రేపల్లె జూన్ 17, ( ఆంధ్రపత్రిక):** ప్రజానేతగా పేరుగాంచి ముచ్చటగా మూడోసారి అఖండ మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకుని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి గా బాధ్యతలు తీసుకున్న అనగాని సత్య ప్రసాద్ కు రేపల్లె నియోజకవర్గ ప్రజలు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మొట్ట మొదటిసారి నియోజకవర్గంలోకి అడుగు పెట్టిన సందర్భంగా కూటమి పార్టీల శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పెనుమూడి చేరుకుని మంత్రి అనగాని సత్యప్రసాద్ కు ఘన స్వాగతం పలికారు. పెనుమూడి నుండి రేపల్లె వరకు టీడీపి, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు మంత్రి అనగాని విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. అడుగడుగున జన నీరాజనాల మధ్య అనగానికి అపూర్వ స్వాగతం పలికారు. అనగానికి శుభాకాంక్షలు తెలిపేందుకు వేలాదిగా తరలి వచ్చిన అశేష ప్రజానీకంతో పట్టణం పసుపు మయమయింది. కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులతో రహదారులన్నీ కిక్కిరిసి పోయాయి.

పెనుమూడి నుండి ప్రారంభమైన విజయోత్సవ ర్యాలీ అశేష ప్రజానీకంతో అంకమ్మ చెట్టు సెంటర్, రింగ్ రోడ్డు సెంటర్, తాలూకా ఆఫీస్, ఎన్టీఆర్, నెహ్రూ బొమ్మ సెంటర్, మున్సిపల్ ఆఫీస్ రోడ్డు నుండి, పద్మావతి సెంటర్, రాజ్యలక్ష్మి థియేటర్, బస్టాండ్ సెంటర్, మీదుగా పార్టీ కార్యాలయం కు చేరుకుంది. అనంతరం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల సైకో పాలనలో రాష్ట్రం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. పగలు, ప్రతీకారాలు, అణిచివేతలు, అరాచకం, అవినీతి అక్రమ కేసులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని మండిపడ్డారు. ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణం మే ఆశయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసి ప్రజాజీవితంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుడతానని మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తల ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానంటూ మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాన్ని మురళీధర్ రావు, మండల అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు, పట్టణ అధ్యక్షులు జిపి రామారావు, వెనిగళ్ళ సుబ్రమణ్యం, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



**హిందూపురం,జూన్ 17 (ఆంధ్రపత్రిక) :**పట్టణ పరిధిలోని సడ్లపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి హౌసింగ్ బోర్డుకు చెందిన శ్రీనివాస్ రెడ్డి రూ.11,111లు విరాళం గా సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయాన్ని పునరుద్ధరిస్తూ నూతనంగా నిర్మించడం ఆనందదాయకంగా ఉందని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిమెంట్ వెంకటేశ్వర్ రెడ్డి, గోవింద రెడ్డి, క్రిష్టప్పతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**కొరిశపాడు మే 17 (ఆంధ్రపత్రిక):** ముస్లింలకు ఎంతో ఇష్టమైన బక్రీదు పండుగ సందర్భంగా జె పంగులూరు మండలం ముప్పవరం లోనే తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోముస్లిం సోదరులకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.త్యాగానికి, సత్యానికి ప్రతీక బక్రీద్ పర్వదినం అని మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను సహోదర భావాన్ని అందరూ అనుసరించాల్సిన అవసరం ఉందని అన్ని మతాల సారాంశం ఒకటేనని ఎవరిష్ట దైవాన్ని వారు పూజించుకోవచ్చుని కులమత బేధాలు లేకుండా ప్రజలందరూ కలిసి జీవించాలని నియోజకవర్గంలోనే అందరు ముస్లిం సోదరులకు మంత్రి రవికుమార్ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ముస్లిం సోదరులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# మంత్రి గొట్టిపాటికి గౌరవ వందనం తెలిపిన పోలీసులు



**కొరిశపాడు మే 17 ( ఆంధ్రపత్రిక):** నరసరావుపేట జిల్లా చిలకలూరిపేట లోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇంటి వద్ద జిల్లా పోలీసు యంత్రాంగం కలిసి గౌరవ వందన సమర్పించారు.ఈ సందర్భంగా గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పోలీసులు ఏకపక్ష ధోరణితో వ్యవహరించారని కానీ టిడిపి ప్రభుత్వంలో పోలీసులు అనేవారు ప్రజలకు ప్రభుత్వానికి సంధానకర్తగా పని చేయాలని శాంతి భద్రతలు కాపాడటంలో పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని మంత్రి తెలియజేశారు. మంత్రిగారిని కలిసిన వారిలో డిఎస్పీలు సర్కిల్ ఇన్స్పెక్టర్ లు లు సబ్ ఇన్ స్పెక్టర్ లు ఉన్నారు.

# డోన్‌లో ఘనంగా బక్రీద్ వేడుకలు

## ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కోట్ల



**డోన్, జూన్ 17,( ఆంధ్రపత్రిక) :** ముస్లింలకు ఎంతో పవిత్రమైన బక్రీద్ పండగను సోమవారం డోన్ లో ఘనంగా జరుపుకున్నారు. పట్టణ సమీపంలోని జూనియర్ కళాశాల వద్ద ఉన్న ఈద్గాలో వేలాదిమంది ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఒకరినొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం సోదరులకు మాజీ కేంద్రమంత్రి డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. త్యాగానికి ప్రతికగా నిలిచే బక్రీదు పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందని కోట్ల స్పష్టం చేశారు.

# హిందూ,ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం



**హిందూపురం, జూన్ 17 ( ఆంధ్రపత్రిక ):** అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారుఖ్ ఖాన్ ఆధ్వర్యంలో లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్ అధ్యక్షతన బక్రీద్ పర్వదినం సందర్భంగా హిందూ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారుఖ్ ఖాన్ 59వ సారి రక్త దానం చేశారు. ఇప్పటి వరకు 14000 మందికి పైగా ప్రసవ గర్భిణీ, తలసేమియా రోగులకు శస్త్రచికిత్సలకు, రక్తహీనత బాధితులకు దాతల ద్వారా రక్తదానం చేయించిన ఘనత అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన ఆర్గనైజేషన్ దని ఉమర్ ఫారూక్ ఖాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చరణ్, డాక్టర్ జక్కా నరేంద్ర, డాక్టర్ శివ కుమార్,ఉబెదుల్లా, హుసేన్, చైతన్య గంగిరెడ్డి, ఇదరీస్,మౌలానా, ఫ్రూట్ రహమాన్, రక్త దాతలు శ్రీనాథ్,దిలీప్, నాజిమ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రక్త దాతలకు ప్రశంసా పత్రములతో పాటు షహీద్ టిప్పు సుల్తాన్ రక్త దాత పురస్కారం అందజేశారు.

# సెర్ప్ మంత్రి కొండపల్లిని ఘనంగా సన్మానించిన గ్రామీణాభివృద్ధి సంస్థ ఉద్యోగులు



**కొరిశపాడు మే17 ( ఆంధ్రపత్రిక ) :**సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెర్ప్ ఎమ్ స్ ఎమ్ఈ ఎన్నారై శాఖామాత్యులు కొండపల్లి శ్రీనివాసరావు ను విజయనగరం జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ లో డిఆర్ డిఏ పథక సంచాలకులు ఏపీడి తో కలిసి విజయనగరం జిల్లా సెర్ప్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు మంత్రి గారికి అభినందనలు తెలియజేసి గజమాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ. సెర్ప్ స్థాపించిన నాటి నుంచి సెర్ప్ సంస్థకు ప్రత్యేక మంత్రులు లేరని రూరల్ డెవలప్మెంట్ సంస్థలో భాగంగా ఉండేదని కానీ ప్రస్తుతం సెర్ప్ సంస్థకు ప్రత్యేక మంత్రిని కేటాయించడం హర్షించదగిన విషయమని, సెర్ప్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించగలరని మంత్రికి వినతి పత్రం అందజేశారు.ఈ సందరగా మంత్రిని ఘనంగా సన్మానించారు

# పెద్దశేష వాహనంపై వైకుంఠనాథుడి

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి కటాక్షం



**తిరుమల, జూన్ 17,( ఆంధ్రపత్రిక) :** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు సోమవారం రాత్రి పెద్దశేష వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వైకుంఠనాథుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు. ఆదిశేషుడు తన పడగ నీడలో స్వామివారిని సేవిస్తూ పాన్పుగా దాస్యభక్తిని చాటుతున్నాడు. ఆదిశేషుడు శ్రీహరికి మిక్కిలి సన్నిహితుడు. రామావతారంలో లక్ష్మణుడుగా, ద్వాపరంలో బలరాముడుగా శ్రీమన్నారాయణుడికి మిక్కిలి సన్నిహితంగా ఉన్నవాడు శేషుడు. ఈయన శ్రీభూదేవి సహితుడైన శ్రీవేంకటేశ్వరుని వహిస్తూ తొలిరోజు భక్తులకు దర్శనమిచ్చారు. వాహన సేవలో డెప్యూటీ ఇఓ గోవింద రాజన్, ఏఈఓ రమేష్, సూపరింటెండెంట్ వాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, ఆలయ అర్చకులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండమూరు శివాలయం ప్రథమ వార్షికోత్సవం



**కొరిశపాడు మే 17 (ఆంధ్రపత్రిక):** బాపట్ల జిల్లా జె.పంగులూరు మండలం కొండమూరు గ్రామంలో శివాలయం ఏర్పాటయి సంవత్సరం అయినందున శివాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఉదయం శివాలయంలో అభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజ, హెూమాలు, ప్రసాద వితరణ చేశారు. భక్తులు వందలాదిగా పాల్గొని శివున్ని దర్శించుకు న్నారు సాయంత్రం గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం రంగరం గా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు, భక్తులు విరివిగా పాల్గొన్నారు .

# శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి వెండి ఉయ్యాల బహుకరణ





**తిరుమల, జూన్ 17 ( ఆంధ్రపత్రిక ):** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి తిరు పతికి చెందిన హేమంత్ స్వామి వారికి ఏకాంత సేవకు వినియో గించేందుకు రూ 4 లక్షలు విలువైన వెండి ఉయ్యాలను సోమవారం సాయంత్రం బహుకరించారు. ఆలయంలో డిప్యూటీ ఇఓ గోవిందరాజన్ కు దాత ఉయ్యాలను అందించారు.

# విద్యార్థుల సౌకర్యార్థం బస్సు ఏర్పాటు



**గూడూరు,మే 17 (ఆంధ్రపత్రిక):** గూడూరు పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల బస్సు ఆటోను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం వాహన పూజా చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు మల్లెమాల మురళి రెడ్డి మాట్లాడుతూ గూడూరు పట్టణ ,చుట్టుపక్కల ఉన్న గ్రామాల విద్యార్థులకు రవాణా సౌకర్యం కొరకు బస్సు మరియు ఆటో ఏర్పాటు చేయడమైనదనీ పేర్కొన్నారు. పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం అయినవి అన్నారు .

పాఠశాలలో ప్రత్యేక తలు ఇంగ్లీష్ మీడియంతో పాటు యోగ, కంప్యూటర్, వేదిక్ మ్యాథ మెటిక్స్, ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నైతిక ఆధ్యాత్మిక విలువలు, ఎన్. ఈ.పి 2020 పాఠ్య ప్రణాళిక బోధించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో వెలుగులేటి వెంకట సుబ్బారావు , సోమిశెట్టి లక్ష్మీనరసింహా స్వామి, సమితి అధ్యక్షులు వంగా ప్రసాద్ రెడ్డి , సహ కారదర్శి మయూరి శ్యామ్ యాదవ్ కోశాధికారి వాకాటి రామ మోహన్ , కమిటీ సభ్యులు. వెంకట రమణయ్య , సనత్ కుమార్ రెడ్డి , ప్రవీణ్ కృష్ణ , విశ్వేశ్వర రావు , ప్రధానాచార్యులు రంగనాయకులు మాతాజీలు ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి భక్తులకు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

## టిటిడి ఇఓ శ్యామలరావు

**తిరుమల, జూన్ 17,( ఆంధ్రపత్రిక) :** తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసి భక్తులకు టీటీడీ నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇఓ జె శ్యామల రావు చెప్పారు. శ్రీనివాసమంగాపురం, శ్రీవారి మెట్టు మార్గంలో దుకాణదారులు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు కొంతమంది భక్తులు ఫిర్యాదు చేశారు. టీటీడీ ఇఓ ఆదేశాల మేరకు, జేఈఓ (విద్యా, వైద్యం) గౌతమి పర్యవేక్షణలో టీటీడీ ఎస్టేట్ అధికారి గుణ భూషణ్ రెడ్డి శ్రీవారి మెట్టు వద్ద ఉన్న మూడు షాపులను తనిఖీ చేశారు. ఇందులో షాప్ నంబర్-3లో వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో తిరుమల, తిరుపతిలలో ఎక్కడైనా భక్తులకు టీటీడీ నిర్దేశించిన ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇఓ తెలిపారు. అదేవిధంగా టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు విక్రయించిన షాప్ నెంబర్ -3 వినోద్ కుమార్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసి, రూ.25 వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుంది.

# లయ బ్రహ్మ కీర్తిశేషులు భూసురపల్లి ఆదిశేషయ్య ఆరాధన

## నిర్వాహకులు డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు

**గుంటూరు , జూన్ 17( ఆంధ్రపత్రిక ) :** ప్రఖ్యాత డోలు విద్వాంసులు, లయ బ్రహ్మ కీర్తిశేషులు భూసురపల్లి ఆదిశేషయ్య ఆరాధన ఈనెల 22వ తేదీ సాయంత్రం 6 గంటలకు స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గతంలో ఆదిశేషయ్య ఆరాధన ఉత్సవాలలో భాగంగా ఐదు సార్లు ఆయా రంగాల ప్రముఖులకు పురస్కారాలు అందించామని ఈ ఏడాది గాన విద్యా వాచస్పతి, సప్తగిరి సంగీత విద్వాన్మని డాక్టర్ కొమాండూరి శేషాద్రి కి పురస్కారం అందజేస్తున్నట్లు చెప్పారు. సభకు సాహితీవేత్త మోదుగుల రవికృష్ణ అధ్యక్షత వహిస్తారని ముఖ్య అతిథిగా పద్మశ్రీ డాక్టర్ అన్నవరపు రామస్వామి విచ్చేస్తారని ఆత్మీయ అతిథులుగా డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, భూసరపల్లి అంజయ్య, చిట్టిపోతు మస్తానయ్య తదితరులు పాల్గొంటారని నగరంలోని సంగీత, సాహిత్య అభిమానులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా డాక్టర్ భూసురుపల్లి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో కోరారు.



# ఆర్యవైశ్య సోదరులకు అన్ని విదాల అండగా ఉంటా

## రాష్ట్రమంత్రి కొలుసు పార్థసారధి

**నూజివీడు జూన్ 17(ఆంధ్రపత్రిక):** నూజివీడు ఎమ్మెల్యే కొలుసు పార్థసారధి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత నూజివీడు ఆర్యవైశ్య సంఘ పెద్దలు నూజివీడు ఆరవ వార్డు సీనియర్ కౌన్సిలర్ అయిన కందుల సత్యనారాయణ కొలుసు పార్థసారథిని ఆదివారం సాయంత్రం నూజివీడు పి వి ఎస్ ఆర్ కళ్యాణమండపం నందు ఘనంగా సన్మానించారు. తరువాత పార్థసారథి కందుల సత్యనారాయణని కూడా సన్మానించారు అనంతరం కొంతమంది సంఘ పెద్దలు కూడా కొలుసు పార్థసారధిని సన్మానించారు ఇందులో భాగంగా పార్థసారథ మాట్లాడుతూ నేను ఎప్పుడు ఎన్నికలలో పాల్గొన్న నామినేషన్ వేసే ముందు వాసవి అమ్మవారిని దర్శించుకున్న తర్వాతనే నామినేషన్ వేయడానికి వెళ్తానని ప్రసంగించారు నాకు ఆర్యవైశ్యులకు విడదీయరాని సంబంధం ఉన్నది. వారికి నేను ఎలక్షన్ ముందు ఎటువంటి మంచి చేయాలి అనుకున్నాను అవే కాకుండా అంతకుమించి ఇంకా ఎక్కువగా చేస్తాను అని సభాపూర్వకంగా మంత్రి పార్థసారధి హామీనిచ్చారు. మిమ్మల్ని ఇబ్బంది పెట్టే విషయాలు ఏవి మీ దరికి చేరకుండా చేస్తాను అని ఆయన ఈ సందర్భంగా వాగ్దానం చేశారు



# భక్తి శ్రద్ధలతో బక్రీద్



**ఆగిరిపల్లి ,జూన్ 17 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల వ్యాప్తంగా బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు త్యాగానికి మారుపేరుగా నిర్వహించుకున్నారు. మండలంలోని ఆగిరిపల్లి,ఈదర, నెక్కలం గొల్లగూడెం, సురవరం గ్రామాలలోని మసీదులకు రంగులు వేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆగిరిపల్లి గ్రామంలో జెండా చెట్టు వద్ద ఉన్న మక్కా మసీదు, విజయవాడ రోడ్ లో గల జామియా మసీదు లా వద్దకు వెళ్లి ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో నమాజు నిర్వహించుకొని మత పెద్దలు బోధించే బోధనలను విని తమ పూర్వీకుల సమాధుల వద్ద ప్రార్థనలు గావించి జంతువులను కుర్బానీ చేసి అత్యంత వైభవంగా బక్రీద్ పండుగ నిర్వహించుకున్నారు. ఇబ్రహీం త్యాగమయ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుంటామని, మనిషి కన్నా త్యాగభావాన్ని సజీవంగా ఉంచేందుకు ఈ పండుగను భక్తి భావంతో జరుపుకుంటామని, సృష్టికర్త అయిన అల్లాహ్ ఆదేశానుసారం తన కుమారుడిని (ఇస్మాయిల్ )కూడా బలి ఇవ్వటానికి సిద్ధమవగా వధించే కత్తికి ఉనికిని కోల్పోతుందని భగవంతుడు ఇబ్రహీం భక్తికి మెచ్చి అతని కుమారుడి స్థానంలో గొర్రెను ఉంచి వారి త్యాగానికి ప్రత్యేకగా గొర్రెను స్వీకరిస్తారని అందువల్ల బక్రీద్ పండుగ రోజున తమకు ఇష్టమైన వస్తువును త్యాగం చేయాలని అల్లాహ్ ఆదేశానుసారం ఏటా పండుగ సందర్భంగా గొర్రెను బల్లి ఇవ్వడం ఆచారంగా మారిందని ,ఈ పండుగను వివిధ దేశాలలో రకరకాల పేర్లతో పిలుచుకుంటారని, ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరు జీవితంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయడం విధిగా నిర్ణయించబడినదని, అలా యాత్ర చేయలేని వారు వెళ్లగలిగే స్తోమత లేని వారు యాత్ర చేసిన వారి గృహానికి వెళ్లి హజ్ చేయడం ఒక ఆనవాయితీని తెలుపుతూ ముస్లింలు కుర్బానీగా జంతువును వధించి మూడు భాగాలు చేసి ఒక భాగాన్ని పేదలకు ఇంకొక భాగాన్ని బంధువులకు మూడవ భాగాన్ని తన కుటుంబ సభ్యులు భుజించుకుని పండుగను బంధుమిత్రులు స్నేహితులు మధ్య నిర్వహించుకున్నారని ముస్లిం సోదరులు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారని ముస్లిం సోదరుడు ఖాదర్ బాషా తెలియజేశారు.

# మీ ఇంటి ముంగిటకు కిరాణా సౌకర్యం తెచ్చిన అమేజాన్ ఫ్రెష్

## భారతదేశంలో 130+ పట్టణాలకు విస్తరణ

- అమేజాన్ ఫ్రెష్ ఒక సంవత్సరంలో దేశవ్యాప్తంగా తన చేరికను రెట్టింపు చేసింది
- 130+ పట్టణాల్లోని కస్టమర్స్ ఉత్తమ నాణ్యత గల పండ్లు, కూరగాయలు, గొప్ప ఆదాలు, మరియు విస్తృత శ్రేణి కిరాణా ఎంపికను వారు ప్రాధాన్యతనిచ్చిన వేళల్లో డెలివరీలను ఆనందిస్తారు



**గుంటూరు, జూన్ 17, (ఆంధ్రపత్రిక) :** పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, మరియు పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాలు వంటి తడి మరియు పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్-బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమేజాన్ ఫ్రెష్ 130ం నగరాలకు విస్తరించినట్లు ప్రకటించిన అమేజాన్ ఇండియా. అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు మరియు కూరగాయలను 11,000కి పైగా రైతుల నుండి సేకరిస్తారు మరియు '4-స్టెప్ నాణ్యతా తనిఖీ' ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారు. అంబాలా, ఔరంగాబాద్, హోషియార్ పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130ం నగరాల్లో కస్టమర్స్ గొప్ప ఆదాలు ఆనందిస్తారు మరియు ఇతరులు తమ వారపు/నెలవారీ బాస్కెట్ ను రూపొందిస్తున్నప్పుడు అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ మరియు బ్యాంక్ భాగస్వాముల నుండి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారు.శ్రీకాంత్ శ్రీ రామ్, డైరెక్టర్, అమేజాన్ ఫ్రెషన్ ఇన్ ఇలా అన్నారు, "అమేజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్ ను పునః

amazon fresh

రూపుదిద్దుతోంది. భారతదేశంలో 130 పట్టణాల్లో మా కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి మరియు నిత్యావసరాలు తెస్తాం. కస్టమర్స్ కు సేవలు అందించడానికి మా విస్తరణ మరియు దృష్టి కేంద్రీకరణలు మా నిబద్ధతను ప్రదర్శిస్తాయి మరియు తాజా ఉత్పత్తి నాణ్యతా ఉత్పత్తులపై. మరియు నిత్యావసరాల కోసం ఉత్తమమైన ఆన్ లైన్ షాపింగ్ అనుభవాన్ని వారికి అందిస్తాము. ఇంకా, కస్టమర్స్ క్యాష్ బాక్, ఆఫర్స్, మరియు బ్యాంక్ డిస్కౌంట్స్ నుండి ప్రయోజనాలు పొందవచ్చు, తమ ప్రతి కొనుగోలుకు విలువను చేరుస్తుంది."అమేజాన్ ఫ్రెష్ కిరాణా సరుకుల కోసం amazon.inపై ప్రత్యేకమైన యాప్-ఇన్-యాప్ తో సులభమైన షాపింగ్ అనుభవాన్ని మరియు తరచుగా షాపింగ్ చేసిన వస్తువులు చెక్ అవుట్ సమయంలో మర్చిపోకుండా వ్యక్తిగత విడ్ గెట్స్, బై గైన్ ఆప్షన్, మరియు రిమైండర్స్ వంటి సౌకర్యవంతమైన ఫీచర్స్ అందిస్తుంది. కస్టమర్స్ సులభమైన ఎంపిక మరియు నేవిగేషన్ ను ఇష్టపడతారు, మరియు ఇటీవల ప్రారంభించిన మ్యాంగో స్టోర్, సమ్మర్ స్టోర్, ఐపీఎల్ స్టోర్ మొదలైన వివిధ ఇతివృత్తాల స్టోర్స్ మరియు కార్యక్రమాలు ఉన్నత నాణ్యత గల కిరాణా సరుకుల యొక్క పూర్తి ఎంపికలో ఉత్తమమైన విలువను అందిస్తాయి. వ్యక్తిగత విడ్ గెట్స్, బై అగైన్ ఆప్షన్, సేవ్ చేసిన ప్రాధాన్యతలు మరియు ఇంకా ఎన్నో ఫీచర్స్ అమేజాన్ ఫ్రెష్ పై షాపింగ్ చేయడానికి సౌలభ్యం మరియు సౌకర్యంతో కస్టమర్స్ కు సహాయపడతాయి. ప్రతి నెల 1 నుండి 7 వరకు సూపర్ వేల్యూ డేస్ తో కస్టమర్స్ తమ నెలవారీ బాస్కెట్ ను విలువతో రూపొందించుకోవచ్చు.

# రావణ రాజ్యం నుండి రామరాజ్యంలోకి అడుగుపెట్టాం..

## కాగిత కృష్ణ ప్రసాద్



**బంటుమిల్లి 17జూన్ (ఆంధ్ర పత్రిక) ;** పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యం లో బంటుమిల్లి పార్టీ కార్యాలయంలో విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు రావణ రాజ్యం రాజ్యమేలిందని, ఇప్పుడు రామరాజ్యంలోకి అడుగు పెట్టామని ఇక ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అంతా మంచే జరుగుతుందని మీడియా సమావేశంలో తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన వాగ్దానం నిలబెట్టుకుంటూ అధికారం చేపట్టిన వెంటనే మొదటి సంతకం మెగా డీఎస్సీ, రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు మూడో సంతకం అన్న క్యాంటీన్ల పునరుద్ధీకరణ, నాలుగవ సంతకం అవ్వ తాతలకు 4000 పెన్షన్లు పెంచుతూ మరియు ఐదవ సంతకం విద్యార్థుల భవిష్యత్తు దృష్ట స్కిల్ డెవలప్మెంట్ ఫైల్ పై సంతకం చేయడం పై ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మిక్కిలి సంతోషం గా ఆయన తెలియజేశారు. అంతేకాకుండా చంద్రబాబు నాయుడు ఈరోజు పోలవరం పర్యాటని నిర్వహించి అధికారులతో సమీక్ష రివ్యూ చేపట్టిఎట్టి పరిస్థితుల్లో త్వరితగతిన పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. చంద్రబాబు పరిపాలనలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి మార్గంలో దూసుకుపోవడం తధ్యమని ప్రజల స్థితిగతులు కూడా మార్పులు సంభవించి సంతోషంగా వారి జీవనం కొనసాగుతుందని కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న సమస్యలను కూడా దృష్టి సారించి ప్రతి సమస్యను పరిష్కార దిశగా తీసుకువెళ్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని మీడియా సమావేశంలో తెలియజేశారు.

## ఇప్పీ తాజా ప్రచార కార్యక్రమం

# ఇప్పీ టాస్ ప్రారంభం



**రాజమండ్రి, జూన్ 17 (ఆంధ్రపత్రిక):** సన్‌ఫీస్ట్ ఇప్పీతమ ఇన్‌స్టాగ్రామ్‌లో తమ తాజా ప్రచారం 'ఇప్పీ టాస్' గురించి వెల్లడించిన నూతన ప్రచార కార్యక్రమం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ స్నాక్స్, నూడుల్స్-పాస్తా, ఫుడ్ బిజినెస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కవితా చతుర్వేది మాట్లాడుతూ సన్‌ఫీస్ట్ ఇప్పీ సన్ ఫీస్ట్ నుండి ప్రముఖ ఇన్‌స్టంట్ నూడిల్-పాస్తా బ్రాండ్, దేశంలో ఎక్కువ మంది ఇష్టపడే క్రికెటర్లు -రాహుల్ ద్రవిడ్, జస్ప్రీత్ బుమ్రా సూర్య కుమార్ యాదవ్‌ల తో తీర్చిదిద్దిన సరికొత్త ప్రచారంతో ఇది తిరిగి వచ్చిందన్నారు. ఈ వినోదభరితమైన ప్రచారం తోక్రికెట్ ఉత్సాహం తారాస్థాయి చేరుకుందన్నారు.జస్ప్రీత్ బుమ్రా-సూర్య కుమార్ యాదవ్ తమ ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్స్‌లో 'ది టాస్' గురించి పంచుకున్న పోస్ట్‌ల వెనుక రహస్యం తెలుసుకోవాలనే ఆసక్తి తో ఇప్పటివరకు ఇంటర్నెట్ లో ఆసక్తి నెలకొంది అన్నారు. ఆటగాళ్ల పోస్ట్ ల వెనుక అర్థం తెలియక సతమతమైన అభిమానుల ఆసక్తిని మరింత పెంచుతూ, ఇతరులు కూడా దీనిపై వైరల్ చేశారన్నారు. ఈ నూతన ప్రచారంలో రాహుల్ ద్రావిడ్ ప్రారంభించారన్నారు. ఐటీసి సన్ ఫీస్ట్ ఇప్పి నూతన టీవీసి అందరినీ ఆకట్టుకుంటుందని చెప్పారు.

# మరమ్మత్తు పనులు వేంటనే చెయ్యాలి



**కైకలూరు, జూన్ 17(ఆంధ్రపత్రిక):** ఏలూరుజిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం పోతుమర్రు మరియు తాడినాడ గ్రామాల ప్రధాన రహదారిలో వంతెన కూలిపోయిందని తెలుసుకున్న కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ పడిన వంతెన పరిశీలించి సంబంధిత సెక్రటరీ ప్రధ్యుమ్నని వెంటనే వంతెన మరమ్మత్తుల పనులు చెయ్యాలని ఆదేశాలు జారిచేసారు.

# ఘనంగా మంత్రి సుభాష్ పుట్టినరోజు



**అయినవిల్లి,జూన్ 17(ఆంధ్రపత్రిక):** మంత్రి వాసంశెట్టి సుభాష్ పుట్టినరోజు వేడుకలు ముక్తేశ్వరం కూడలిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సుభాష్ పుట్టినరోజును పురస్కరించుకొని రామచంద్ర పురం నుండి కోటిపల్లి మీదుగా అమలాపురం తన నివాసానికి వస్తున్న సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు కేకులను సిద్ధం చేసి బాణసంచా కాల్చి అభిమానాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో నామన రాంబాబు మద్దాల సుబ్బారావు ,చిట్టూరి శ్రీనివాస రావు, బడుగు భాస్కర్ జోగేష్, సలాది బాబూరావు, సయ్యపరాజు సత్తిబాబు రాజు తదితరులు పాల్గొన్నారు.



ఏలూరుజిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం వరహాపట్నం గ్రామం కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ నివాసం వద్ద విజయోత్సవ సంబరాలు

# అసైన్డ్ ల్యాండ్ సవరణ రద్దు చేయాలి

**బ్రహ్మానందపురం, జూన్ 17(ఆంధ్రపత్రిక):** అంబేద్కర్ మనమడు భీమ్‌రావు యెశ్వంత్ అంబేద్కర్ గ్లోబల్ రెపబ్లికన్ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభిం చారు.వాళ్ళు. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం పునరుద్ధరణ, ఎంబీబీఎస్ కోర్సు రీ-క్లాసిఫికేషన్ కాంపిటెంట్ అథారిటీ సీట్లను రద్దు, ఎ.పి.చట్టం: 35/2023 అసైన్డ్ ల్యాండ్ సవరణ రద్దు చేయాలి.వెనుకబడిన కులాలకు ప్రత్యేకించి ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన నిబంధనలు, రక్షణలు భారత రాజ్యాంగంలో పొందుపరిచినట్లు పేర్కొనడం సముచితం. ఈ కమ్యూనిటీలకు చెందిన ప్రజల అభివృద్ధి కోసం రాష్ట్ర పరిధిలోని శాస్త్ర, ఆర్థిక, రాజకీయ, విద్యా, సాంస్కృతిక మరియు సేవల రంగంలో రక్షణలు ఉన్నాయి.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 46, రాష్ట్రం బలహీన వర్గాల ప్రజల విద్యా మరియు ఆర్థిక ప్రయోజనాలను ప్రత్యేక శ్రద్ధతో ప్రోత్సహిస్తుంది. ప్రత్యేకించి ఎస్సీ, ఎస్టీల వారిని అన్ని రకాలైన దోపిడీ, అన్యాయాన్ని నుండి కాపాడుతుంది.1.రాజ్యాంగ లక్ష్యాలను సాధించడానికి కొత్త ఆర్థిక విధానం, ఉత్తమ అందుబాటులో ఉన్న పాఠశాలల పథకం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ 1995 సంవత్సరంలో ప్రవేశపెట్టబడింది. ఇది కాలానుగుణంగా పునరుద్ధరించబడింది. చివరకు ఆంధ్రప్రదేశ్ ఎస్సీ,ఎస్టీ సబ్-ప్లాన్ చట్టం, 2013 అమలులోకి వచ్చిన తర్వాత, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం చట్టబద్ధంగా మారింది. కానీ, 2019-24లో అధికారంలో ఉన్న ప్రభుత్వం నాడు నేడు, అమ్మ ఒడి పథకాన్ని ప్రవేశపెట్టినందున, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం నిలిపివేయబడింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్ నెంబర్: 20667/2020, 22712/2021, 98/2023) రిట్ పిటిషన్ల బ్యాచ్‌లో సవాలు చేయబడింది. 2021 హైకోర్టులో, దానిపై బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని పునరుద్ధరించమని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ రిట్ పిటిషన్లు అనుమతించబడ్డాయి. చివరకు, అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు మాత్రమే ఈ పథకాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2022-24 మరియు 2023 విద్యా సంవత్సరం నుండి 6" తరగతికి కొత్త అడ్మిషన్లు అనుమతించబడవు. 2024లో, ఎస్సీ ఎస్టీలకు విద్యార్థులలో గుణాత్మక విద్యను ప్రోత్సహించడంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం తిరిగి ప్రవేశపెట్టే అర్హత కలిగి ఉంది. కాబట్టి, బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్-తరగతికి తాజా అడ్మిషన్ కోసం బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ యొక్క పునరుద్ధరణ చేసే సమయం ఇప్పుడే అవసరం. ఎందుకంటే, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం ఎస్సీ - ఎస్టీల సబ్ ప్లాన్ చట్టం, 2013 నిబంధనలు ప్రకారం చట్టబద్ధమైన రాజ్యాంగ అర్హత పొందింది. 2.ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, 2021 సంవత్సరంలో, ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో ప్రభుత్వ వైద్య కళాశాలను స్థాపించాలని నిర్ణయం తీసుకుంది. 2023-24 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ వైద్య కళాశాలలను స్థాపించింది. అయితే ఉదహరించిన సూచన ప్రకారం, సమర్థులను తిరిగి వర్గీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అండర్ గ్రాడ్యుయేట్ ఎంబీబీఎస్ కోర్సు యొక్క అథారిటీ సీట్లు ఇందులో 35 శాతం సీట్లు సెల్ఫ్ ఫైనాన్సింగ్‌కు మరియు 15 సీట్లు ఎన్ఆర్ఐ కేటగిరీకి మరియు మిగిలిన 50 శాతం జనరల్ కేటగిరీకి కేటాయించబడ్డాయి. ఇది భారతదేశంలో మొదటిసారిగా సామాజిక రిజర్వేషన్‌లకు అనుకూలంగా ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ యాజమాన్యంలోని కళాశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సామాజిక రిజర్వేషన్లను తిరస్కరించారు. రిజర్వేషన్లు కేవలం 50 శాతం సీట్లకు మాత్రమే పరిమితం చేయబడ్డాయి. ఇది రాజ్యాంగ విరుద్ధం. దీనిని వెంటనే రద్దు చేయాలి. 3.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అసైన్డ్ ల్యాండ్స్ (ప్రొహిబిషన్ అండ్ ట్రాన్స్ఫర్ చట్టం) సవరణ చట్టం, 2023 ఆంధ్రప్రదేశ్ యాక్ట్ నెంబర్: 35 2023)ని సూత్రప్రాయ చట్టం ద్వారా భూమిలేని నిరుపేదలను ఆర్థికంగా నిలబడేటట్లు చేయడానికి సాధించాలనుకున్న లక్ష్యం నిర్వీర్యం అవుతుంది. ప్రారంభంలో ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ ల్యాండ్స్ (ప్రొహిబిషన్ అండ్ ట్రాన్స్ఫర్ చట్టం) 1977 ఆర్థిక సమానత్వాన్ని సాధించడానికి రూపొందించబడింది. గౌరవనీయులైన రాష్ట్రపతి ఆమోదం కోసం చట్టం పంపబడినప్పుడు గౌరవనీయులైన రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే ఈ చట్టం అమల్లోకి వస్తుంది. గవర్నర్ సూత్రప్రాయ



చట్టానికి తదుపరి సవరణలు కూడా అదే విధానాన్ని అనుసరించాయి. అంటే సవరణ అమలులోకి వచ్చింది.గౌరవనీయ రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే చట్టబద్ధం కానీ, ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ ల్యాండ్స్ (ప్రొహిబిషన్ అండ్ ట్రాన్స్ఫర్ చట్టం) సవరణ చట్టం, 2023, అంటే 2023 చట్టం నెం. 35 గౌరవనీయులైన రాష్ట్రపతి ఆమోదం లేకుండా నోటిఫై చేయబడింది. 2023 సవరణ చట్టం నంబర్ 35 గౌరవ రాష్ట్రపతి కోసం పంపబడలేదు. భారతదేశం యొక్క సమ్మతి కోసం, గౌరవనీయులైన రాష్ట్రపతి ఆమోదం పొందేందుకు రాష్ట్రం తప్పనిసరిగా రాష్ట్రపతి గారిచే ఆమోదం పొందాలి. కానీ రాష్ట్రం మునుపటి విధానాన్ని అనుసరించలేదు. ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ ల్యాండ్స్ (ప్రొహిబిషన్ అండ్ ట్రాన్స్ఫర్ చట్టం)చట్టం, 1977 రాజ్యాంగంలోని 46వ అధికరణను అనుసరించి రూపొందించబడింది.భారతదేశం చట్టం నం.35/2023, అసైన్డ్ భూమిని 20 సంవత్సరాల అసైన్‌మెంట్ తర్వాత ఫ్రీ హోల్డ్ ల్యాండ్‌గా మార్చారు. ప్రిన్సిపల్ యాక్ట్ యొక్క అంశానికి విరుద్ధంగా అసైనీకి విక్రయించదగిన హక్కులు ఇవ్వబడ్డాయి. ఆర్థిక సమానత్వానికి, ప్రముఖ ఆర్థిక వ్యవస్థకు దోపిడీకి, ప్రాణాంతకంగా మారాయి. అందువలన సవరణ చట్టం రద్దు చేయాలి. 4.భారతదేశంలోను, విదేశాలలో అన్ని రకాల ప్రభుత్వ స్కాలర్‌షిప్‌ల పునరుద్ధరణ మరియు అమలు కొరకు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీల కోసం ఆదాయ స్లాబ్ తప్పనిసరిగా పెంచాలి. రూ. 12 లక్షల వరకు వార్షిక ఆదాయం కలిగిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీల విద్యార్థులకు, వారు ట్యూషన్ ఫీజులు, వీసా ఛార్జీలు, విమాన ఛార్జీలు, వైద్య బీమా ప్రీమియంలు, వసతి, జీవన వ్యయాలు మరియు విమాన ప్రయాణ ఖర్చులను కవర్ చేసే సమగ్ర స్కాలర్‌షిప్‌ను అందుకోవాలి. ఎకానమీ తరగతి.బి. రూ. 12 లక్షల నుండి రూ. 20 లక్షల మధ్య ఆదాయం కలిగిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీల విద్యార్థులు వాస్తవ ట్యూషన్ ఫీజు, వీసా ఛార్జీలు, విమాన ఛార్జీలు, వైద్య బీమా ప్రీమియంతో పాటు వసతి మరియు జీవన వ్యయాలకు సంబంధించిన 50% కవరేజీకి అర్హులు.గ్లోబల్ రిపబ్లికన్ పార్టీ, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని పునరుద్ధరించాలని, అండర్ గ్రాడ్యుయేట్ ఎంబీబీఎస్ కోర్సు యొక్క కాంపిటెంట్ అథారిటీ సీట్లను తిరిగి వర్గీకరించడం మరియు 2023 యొక్క సవరణ చట్టం నెం.35, రద్దు చేయవలసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాము. 2019లో ఏర్పడిన ఆనాటి ఆంధ్రప్రదేశ్ వైసిపి ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన సంక్షేమ స్కీములు పూర్తిగా రద్దు చేసింది. రద్దు చేసిన పథకాలన్నిటిని యధావిధిగా పునరుద్ధరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఆంధ్రప్రదేశ్లో ప్రతి జిల్లాలో బుద్ధిష్ట్ కాన్సెప్ట్ స్కూల్స్ కొరకు మరియు విహారాల కొరకు ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ముస్లిం మైనార్టీలకు మదర్సాల ద్వారా ఏ విధంగా ప్రోత్సహిస్తున్నారో, బౌద్ధులకు కూడా అలాంటి ప్రోత్సాహాలు అందజేయాలి. బౌద్ధులకు ప్రత్యేక స్మశాన వాటిక లను నిర్మించాలి. బౌద్ధం తీసుకున్న వారిని అధికారకంగా గుర్తించి వారికి కుల సర్టిఫికెట్లు అందజేయాలి.

# ఆకట్టుకున్న బైక్ రేసింగ్

## రాష్ట్రంలోనే మొదటిసారిగా చిత్తూరు జిల్లా వీకోటలో బైక్ రేసింగ్







**వి.కోట జూన్ 17(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా వీకోట పట్టణంలో మొట్టమొదటిసారిగా బైక్ రేసింగ్ బెంగళూరుకు చెందిన మోటో క్సైట్ డర్ట్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు పాల్గొని ,బైక్ రేసర్లకు జెండా ఊపి రేసింగ్ ను ప్రారంభించారు. బెంగళూరుకు చెందిన జయరాజ్, మిలన్ ఆంటోనీ ,భాస్కర్ ,పృథ్వీలు ఆర్గనైజర్లుగా ప్రారంభమైన ఈ కార్యక్రమంలో భారతదేశ నలుమూలల నుంచి యువతి యువకులు బైక్ రేసింగ్లో పాల్గొన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా వీకోట మండలంలో బైక్ రేసింగ్ కార్యక్రమం నిర్వహించడానికి సహకరించిన పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూడా కార్ల రేసింగ్ కూడా నిర్వహిస్తామని దానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించాలని కోరారు. బైక్ రేసింగ్ లో పాల్గొన్న విజేతకు మొదటి బహుమతిగా రెండు లక్షలు, రెండో బహుమతిగా లక్ష రూపాయలు, మూడో బహుమతి 50వేల వరకు అందజేస్తామని, దానితోపాటు ప్రముఖ కంపెనీలకు సంబంధించిన సైకిళ్లు కూడా పంపిణీ చేస్తామని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు ఏఎం రంగనాథ్, రాంబాబు, ధీరజ్ ,శభరీష్, సోమశేఖర్, నిర్వాహక కమిటీ సభ్యులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు ఎమ్మెల్యేలను సన్మానించిన బంగారుపాళ్యం మండల టిడిపి నేతలు



**బంగారుపాళ్యం,జూన్17(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి,చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ లను పలమనేరు ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం బంగారుపాళ్యం మండలానికి చెందిన టిడిపి నాయకులు శాలువా కప్పి బొకే అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కోకా ప్రకాష్ నాయుడు,జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్,ఎంపీటీసీ చల్లగుండ్ల మీనా రమణ,కోక మాధవ నాయుడు,ఎం నేతాజీ నాయుడు,ఎం బాబు నాయుడు,బెజవాడ అశోక్,భాష్యం హేమచంద్ర నాయుడు,వైస్ సర్పంచ్ బాలాజీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పౌర సరఫరా గోడౌన్ ను తనిఖీ చేసిన జేసీ శ్రీనివాసులు



**బంగారుపాళ్యం,జూన్17(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద గల ఎం ఎల్ ఎస్ పాయింట్(పౌర సరఫరా వస్తువులు నిల్వ ఉంచు గోడౌన్)ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు. ప్రజలకు సరఫరా చేయు వస్తువుల నాణ్యత,పరిమాణంను తనిఖీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం పూజలు

**చౌడేపల్లి,జూన్17 (ఆంధ్రపత్రిక):** చౌడేపల్లి పరిధిలోని చిన్నకొండమారి సమీపంలో గల అగ్రహారం మెట్టపై వెలసిన విశాలాక్షి, సమే త కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహిం చారు. అభిషేక ప్రియుడు, పరమ శివుడికి ఉదయాన్నే ప్రధా నార్చ గల ఆధ్వర్యంలో అభిషేకము, అలంకరణ చేశారు. ఈ ప్రాంతం నుంచే కాకుండా చుట్టు పక్కల ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాత మనోహర్, ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో వచ్చి న భక్తులకు స్వామి వారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. నిత్యం పూజలు జరిగే ఆలయానికి భక్తులు తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని మనోహర్ కోరారు.



## గంగమ్మ సేవలో ప్రముఖులు



**చౌడేపల్లి,జూన్17(ఆంధ్రపత్రిక):** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మను పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం దర్శించుకున్నారు. వారిని ఆలయ మర్యాదలతో అధికారులు ఆహ్వానించి అమ్మ వారి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం మండపంలో వేద ఆశీర్వాదం శాలవాలతో సన్మానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాదిరాజు ప్రదీప్ రాజు, సీనియర్ నాయకులు పతిరాజు, నాయకులు రెడ్డి ప్రసాద్, పవన్, హరి రాయల్, అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## త్యాగం ఆచారం కలబోసిన మిశ్రమమే బక్రీద్



**చౌడేపల్లి,జూన్17(ఆంధ్రపత్రిక):** త్యాగం ఆచారం కలబోసిన మిశ్రమమే బక్రీద్ అంటూ ముస్లిం పెద్దలు ప్రార్థనలు చేశారు. సోమవారం బక్రీద్ ను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చౌడేపల్లి పట్టణంలోని రెండు మసీదుల నుంచి ముస్లింలు ర్యాలీగా చెడుగుట్టపల్లి, మార్గంలోని ఈద్గా వద్దకు వెళ్లి మత పెద్దల సమక్షంలో విశేష ప్రార్థనలు చేశారు. అదేవిధంగా దాదేపల్లి, ఖాన్సాబ్ మిట్ట, బిల్లేరు, చింత మాకులపల్లి, లద్దిగం, కోటూరు, తదితర ప్రాంతాల్లోని ముస్లిం సోదరులు ఆయా గ్రామాలకు సమీపంలోని ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అందరూ సోదర భావంతో ఆ లింగనం చేసుకొని సహపంక్తి భోజనాలు నిర్వహించారు.

## త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ

**యాదమరి,జూన్17(ఆంధ్రపత్రిక):** యాదమరి మండల కేంద్రంలో బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సోమవారం ముస్లిం సోదరులు తమకు ఎంతో ఇష్టమైన బక్రీద్ పండుగను వైభవంగా జరుపుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. త్యాగాల పట్ల నమ్మిన సిద్ధాంతాల పట్ల ప్రతి ఒక్కరి నిబద్ధతను రుజువు చేసుకోవడానికి, ఒక్కోసారి భగవంతుడు కూడా పరీక్ష పెడతాడు,స్వార్థాన్ని త్యజిస్తే, భగవంతుని మనస్సు కూడా గెలుచుకోగలమని ఇబ్రహీం ప్రపంచానికి తెలియచెప్పాడు, అందువల్లే బక్రీద్ పండుగ త్యాగాలకు ప్రతీక అయిందని ఖురాన్ లో చెప్పబడిందని ఈద్గా వద్ద మత పెద్దలు వివరించారు..

## వారపు సంత బహిరంగ వేలం..

**సోమల ,జూన్17(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సోమల మండలం కందూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రయివేటు బస్ స్టాండ్ ,మరియు వారపు సంత ను 2024..25 వ సం.నకు గాను జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సర్పంచ్ మసూద్ భాష అధ్యక్షత ను మండలఅభివృద్ధి అధికారి నారాయణ మరియు మండల విస్తరణ అధికారి. లక్ష్మీ దేవి ఆధ్వర్యంలో 19.06.24 వ తేదీ బుధవారం ఉదయం 11 గం.లకు సచివాలయంలో బహిరంగ వేలం నిర్వహిచుటకు అధికారులు తెలిపారు. బహిరంగ వేలం లో పాల్గొను వారు18.6.24 వతేది మంగళవారం కార్యాలయం పని వేళల్లో కార్యదర్శి జయశంకర్ ను సంప్రదించాలని తెలియజేసారు.

## వైభవంగా ప్రారంభమైన శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాలు



**తిరుమల, ఆంధ్రపత్రిక :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ కృష్ణస్వామివారు పద్మసరోవరంలో తెప్పపై మూడు చుట్లు విహరించి భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, నిర్వహించారు. మధ్యాహ్నం 2.30 నుండి 4 గంటల వరకు శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో శ్రీ కృష్ణస్వామివారికి వేడుకగా అభిషేకం నిర్వహించారు. ఇందులోభాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 6.30 గంటలకు స్వామి, అమ్మవారి ఉత్సవ మూర్తులను పద్మపుష్కరిణి వద్దకు వేంచేపు చేశారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.30 గంటల వరకు తెప్పోత్సవం వైభవంగా జరిగింది. అనంతరం శ్రీ కృష్ణస్వామి వారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శేషగిరి , టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుభాష్, గణేష్, ఇతర ఆధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దైవ ప్రవక్త ఇబ్రహీం స్ఫూర్తితో జీవించాలి

### -త్యాగానికి ప్రతీక బక్రీద్





**ఎమ్మిగనూరు, జూన్ 17( ఆంధ్రపత్రిక ):** ముస్లిం సోదరులు దైవ ప్రవక్త ఇబ్రహీం స్ఫూర్తితో జీవించాలని మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి. వైసీపీ నియోజకవర్గ ఇంచార్జీ బుట్టా రేణుక లు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగను పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే. వైసీపీ ఇన్చార్జి నివాసానికి జామీయ మసీదు కమిటీ సభ్యులు జామియా మజీద్ ప్రెసిడెంట్ ఖాసిం బేగ్. మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షులు రీయాజ్ అహ్మద్. మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్. కౌన్సిలర్లు వహిద్. అమాన్. కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ షబ్బీర్ అహమ్మద్. టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ రాజశేఖర్. డైరెక్టర్ చాంద్. రజాక్. మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ ఖాజా. మహబూబ్ బేగ్. సోషల్ మీడియా మన్సూర్ లు వీరందరు వెళ్లి మర్యాద పూర్వకంగా మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి. వైసీపీ నియోజకవర్గ ఇన్ఛార్జి బుట్టా రేణుక. బుట్టా నీలకంఠ. బుట్టా ప్రతుల్. బుట్టా నాగరాజు లను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే. వైసీపీ ఇన్ఛార్జి మాట్లాడుతూ త్యాగం సహనం ఐక్య మత్యానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ అన్నారు. అల్లా అల్లా దయతో ప్రజలందరు సుఖశాంతులతో వర్ధిల్లాలన్నారు. అల్లా ఆశీస్సులు పజలందరికి ఎల్లప్పుడూ ఉండాలన్నారు.

## దయ కరుణ చూపాలి- భక్తితో బక్రీద్ పండుగ





**ఎమ్మిగనూరు, జూన్ 17 (ఆంధ్రపత్రిక):** సాటి వారు బాధలు పాలుపంచుకొని ఆకలితో అల్లాడుతున్న వారిపై దయా దాక్షిణ్యం కరుణ చూపాలని ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. సోమవారం బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఈద్గా దగ్గర కు వెళ్లి మహమ్మద్ ప్రవక్త బోదనలు భక్తి శ్రద్ద విన్నారు. అనంతరం మత పెద్దలు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ త్యాగం సహనం ఇచ్చే బక్రీద్ పండుగ అన్నారు. ప్రతి ఒక్కరూ సేవా నిరతిని అలవరుచుకోవాలని సందేశాన్ని అందించారు. ప్రతి ఒక్కరూ అల్లా ఆశీస్సులు పొందాలన్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు బారిగా తరలివచ్చి అల్లా అల్లా ఆశీస్సులు పొందారు

## మంత్రులను కలిసిన నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య





**నందికొట్కూర్, జూన్ 17 (ఆంధ్రపత్రిక):** నందికొట్కూర్ ఎమ్మెల్యే గిత్త జయ సూర్య సోమవారం మైనార్టీ,న్యాయశాఖ మంత్రి అయినా ఎన్ ఎండి, ఫరూక్ ను, బనగానపల్లెకు వెళ్లి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి,బీసీ జనార్దన్ రెడ్డినీ, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు,, నందికొట్కూరు నియోజకవర్గం, సమస్యలపై ప్రత్యేక దృష్టినీ సాధించానని, నియోజకవర్గ అభివృద్ధి కోసం, తమ వంతు కృషి చేయాలని, ఎమ్మెల్యే గిత్త జయసూర్య మంత్రులను కోరారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,, అమలు చేస్తున్న హామీలపై హర్షం వ్యక్తం చేశారు ,టిడిపి మేనిఫెస్టోలో ప్రకటించిన తొలి అడుగులో ఐదు హామీల అమలుపై సంతకాలు చేసినా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి గిత్త జయ సూర్యప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,, మాజీ ఎంపీపీ వీరం ప్రసాద్ రెడ్డి కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్, గిరీశ్వర్ రెడ్డి మోహన్ రెడ్డి, నారాయణరెడ్డి ఎంపిటిసి వెంకటమ్మ, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, టిడిపి యూత్ కన్వీనర్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## సోమలలో ఘనంగా నిర్వహించిన బక్రీద్

**సోమల ,జూన్17(ఆంధ్రపత్రిక):** సోమల మండలం లో సోమల ,నంజంపేట ,కందూరు ,పెద్ద ఉప్పరపల్లి లో ముస్లింలు సోమవారం నాడు తమ పెద్దల పండుగ (బక్రీద్ ) ను చిన్న పెద్ద లు కలసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆదివారం సాయంత్రం తమ ఇంటి లోచని పోయిన వారికి నూతన వస్త్రాలు సాంబ్రాణి తో చదివింపులు సమర్పించారు. అనంతరం ఉదయం ప్రతిఒక్కరు స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి మసీదు కు వెళ్లి అక్కడ నుండి మత పెద్దల తో కలసి గ్రామ వెలుపల ఉన్న సమాధులు వద్దకు వెళ్లి నమాజు భక్తి తో చదివి మొక్కులు తీర్చుకు న్నారు. అనంతరం వారి వారి తహత్తు తగ్గ జంతువులను బలి ఇచ్చి వాటి మాంసం ను గ్రామంలోని బంధు మిత్రులు కు దానం చేస్తారు. అంతటితో ఆగకుండా మిత్రులు ను ఆహ్వానం పలికి విందు బోజనాలను తయారు చేసి విందు ను ఏర్పాటు చేసారు.

## వేడుకగా సిద్ధేశ్వరునికి సోమవారం పూజలు



**బంగారుపాళ్యం,జూన్17(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గంలో బంగారు పాళ్యం మండలం కె.జి.సత్రం కొండపై వెలసిన శ్రీ పార్వతి సమేత సిద్ధేశ్వర స్వామి వారి సోమవారం పూజలు ఘనంగా నిర్వహించారు.

ప్రత్యేక అభిషేఖాలు,పూజలు నివ హించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అలాగే కొండపై వెలసి న వినాయక, సుబ్రమణ్య, ఆంజనేయ స్వాముల వార్లను దర్శించుకొని నాగ దేవతలు,నవగ్రహాలకు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

## ఘనంగా ముగిసిన యాదమరి ఇంద్ర వరుదుడి బ్రహ్మోత్సవాలు....

**యాదమరి,జూన్17(ఆంధ్రపత్రిక):** గత 12 రోజులుగా వైభవంగా నిర్వహించిన యాదమరి శ్రీ వరదరా జుల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఏకాదశి రోజున వడాయితోత్సవ కార్యక్రమంతో ఘనంగా ముగిశాయి. సోమవారం రాత్రి మూలవర్లకు ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం చిత్తపార శరవణా, చిత్తపార యుగంధర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వరదురుడికి వడాయితోత్సవం ఘనంగా నిర్వహించడంతో ఇంద్రవరదుడి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా, కన్నుల పండువగ ముగిసాయి. ఈ నెల ఏడవ తేదినుంచి గత 12 రోజులుగా అత్యంత కనులు పండువగా నిర్వహించిన బ్రహ్మోత్సవాలు సోమవారం రాత్రితో ముగుస్తాయాని ఆలయ కమిటి తెలిపారు. ఇక నుండి స్వామి వారికి నిత్య కైంకర్యాలు, స్వామి వారికి అభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి సోమ సుందర్ తెలిపారు.



## నూతన బోరుబావి మరమ్మతులు

**ఎమ్మిగనూరు,జూన్17(ఆంధ్రపత్రిక):** తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు భాగంగా సోమవారం 3 వ వార్డులో మున్సిపల్ అధికారులు బోరుబావి మరమ్మతులు చేపట్టారని మాజీ కౌన్సిలర్ మల్లికా ర్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా వార్డు మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధే ధ్యేయంగా తెలుగు దేశం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అభివృద్ధి పథంలో ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి ఆశీస్సులతో బోరుబావి మరమ్మతులు చేపట్టినందుకు వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్‌ను కలిసిన భీమనేని చిట్టిబాబు

**పాలసముద్రం,జూన్17(ఆంధ్రపత్రిక):** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి. ఎం థామ స్ ఎమ్మెల్యేగా ఎన్నుకో బడిన తర్వాత ప్రజలతో మ మేకం అవ్వడానికి తన సొంత మండలం కార్వేటి నగరానికి విచ్చే సిన సందర్భంగా పాలసముద్రం మండలం నుంచి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వా కార్యదర్శి భీమనేని చిట్టిబాబు నాయకత్వంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున శ్రీ డాక్టర్ వి.ఎం థామస్ గౌరవప్రదంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## గంజాయి విక్రయాలకు చెక్ పెడతాం

(మొదటిపేజీ తరువాయి)

మంగళగిరి ఈద్గాలో నిర్వహించిన ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం లోకేశ్ మీడియాతో మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ముగ్గురు తెదేపా కార్యకర్తలను వైకాపా నేతలు హత్య చేసినా సంయమనం పాటిస్తున్నామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నడుచుకుంటున్నామని చెప్పారు. తమ కార్యకర్తలకు ఆగ్రహం వ్యక్తం చేస్తే వాళ్లు ఎక్కడ ఉంటారో తెలుసుకోవాలన్నారు. రుషికొండ ప్యాలెస్ వ్యవహారంలో ఇంకా బయటికి రావాల్సిన చిత్రాలు చాలా ఉన్నాయని వ్యాఖ్యానించారు. మంగళగిరి ప్రజల కోసం మంత్రి నారా లోకేశ్ నిర్వహి స్తున్న 'ప్రజాదర్బార్'కు అనూహ్య స్పందన లభిస్తోంది. గత రెండు రోజులుగా ఆయన ప్రజా దర్బార్ పేరిట ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న విషయం తెలిసిందే. సోమవారం కూడా నియోజకవర్గానికి చెందిన ప్రజలు ఉండవల్లిలోని ఆయన నివాసానికి తరలివచ్చి తమ సమస్యలను లోకేశ్ దృష్టికి తీసుకువచ్చారు. జీతాలు పెంచాలని అంగన్వాడీ టీచర్లు, బదిలీల కోసం ఉపాధ్యాయులు, ఉపాధి కల్పించాలని నిరుద్యోగులు ఆయనకు విన్నవించారు. విద్య, వైద్య ఖర్చులకు సాయం అందించాలని పలువురు కోరారు. వైకాపా నేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని భూము లను బలవంతంగా లాక్కున్నారని, తమకు న్యాయం చేయాలని పెద్దఎత్తున ఫిర్యాదులు అందాయి. అందరి సమస్యలను ఓపికగా విన్న లోకేశ్... సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతామంటూ వారికి భరోసా ఇచ్చారు.

## జగన్ కీలక నిర్ణయం

**అమరావతి,జూన్ 17 (ఆంధ్రపత్రిక):** ఈనెల 19న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరగనుంది. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన ఈనెల 19న ఉదయం 10:30 గంటలకు తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు పార్టీ ఎమ్మెల్యేలతో సహా ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులందరికీ ఇప్పటికే ఆహ్వానం పంపారు. నలుగురు ఎంపీలు మినహా పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులకు కూడా ఆహ్వానం పంపించారు.అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత పార్టీ ఎమ్మెల్యేలు, ఓడిపోయిన అభ్యర్థులతో జగన్ అధికారికంగా సమావేశం కావడం ఇదే తొలిసారి. వారం రోజుల క్రితం శాసన మండలి సభ్యులతోనూ ఆయన సమావేశమై వారికి దిశానిర్దేశం చేసిన విషయం తెలిసిందే. అలాగే పార్టీ ఎమ్మెల్యేలు, ఓడిపోయిన అభ్యర్థులతోనూ సమావేశమై తదుపరి కార్యచరణపై వారితో చర్చించనున్నారు. రాష్ట్రం లో కేవలం 11సీట్లకే పరిమితం కావడంపై సుదీర్ఘ చర్చలు జరగనున్నట్లు సమాచారం. ఓటమికి గల కార ణాలపై చర్చించి, అధికార పార్టీని ఎలా ఎదుర్కోవాలో జగన్ వారికి దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది.

## ఆర్థికశాఖ కార్యదర్శికి ఝలక్

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చింది. బాధ్యతల నుంచి రిలీవ్ కావొద్దని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసా ద్ ఆయనకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడడంతో మూడ్రోజుల కిందట సత్యనారాయణ నేరుగా వెళ్లి నార్త్ ఈస్ట్రన్ రైల్వేలో జాయిన్ అయ్యారు. రైల్వే ఉన్నతాధికారులు సైతం ఆయనకు వెంటనే పోస్టింగ్ ఇచ్చారు. జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వాలంటే సత్యనారాయణకు రిలీవింగ్ ఆర్డర్ కావాలి. ఈలోపే విషయం తెలుసుకున్న సీఎస్ నీరబ్ కుమార్ రిలీవ్ కావొద్దంటూ ఆదేశించారు.గత వైసీపీ ప్రభుత్వంతో అంటకాగారనే తీవ్ర ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. అందులోనూ ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రావత్ సిక్ లీవ్‌లో ఉండటంతో ఈనెల 18న రిలీవ్ కావాల్సిన అవసరం లేదంటూ సీఎస్ స్పష్టం చేశారు. దీంతో సత్యనారాయణ ఎస్కేప్ ప్రయత్నాలకు చెక్ పడినట్లయ్యింది. 2017లో రైల్వే నుంచి వచ్చి ఏపీ ఆర్థిక శాఖలో సెక్రెటరీగా ఐఆర్ఎస్ అధికారి సత్యనారాయణ జాయిన్ అయ్యారు. అప్పటి నుంచి ఆ శాఖలో ఆయన అరాచకం సృష్టించారు. అనేక అవకతవకలకు ఆయనే కారణమని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత ప్రభుత్వంలో కేవలం వైసీపీ నేతల అనుచరులుగా ఉన్న కాంట్రా క్టర్లకు మాత్రమే బిల్లులు చెల్లించి మిగతా వారిని పక్కన పెట్టారనే తీవ్ర ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఈ నేపథ్యంలో బిల్లుల కోసం హైకోర్ట్‌లో వేల సంఖ్యలో కేసులు, కోర్టు ధిక్కార కేసులు నమోదయ్యాయి. భవిష్యత్ ఆదాయాన్ని సైతం తాకట్టుపెట్టి అప్పు తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. తాడేపల్లి ప్యాలెస్ నుంచి ఫోన్ వస్తే చాలు ఎవరికి బిల్లులు చెల్లించమంటే వారికి చెల్లించారు. ఎన్డీయే ప్రభుత్వం రాగానే భయంతో ఆయన రిలీవ్ అయ్యేందుకు ప్రయత్నాలు చేశారు. దీంతో విషయం తెలుసుకున్న సీఎస్ ఆయనకు చెక్ పెట్టారు.

## రామ్మోహన్‌నాయుడు,అచ్చెన్నలకు ఘన స్వాగతం

(మొదటిపేజీ తరువాయి)

తెదేపా కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. వీరిని నియంత్రించలేక పోలీసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనంతరం ఎయిర్పోర్ట్ నుంచి శ్రీకాకుళానికి 200 కార్లు, 350 బైకులతో భారీ ర్యాలీగా వీరు చేరుకున్నారు.

## రాహుల్ నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

బాధ్యతలు తీసుకునేందుకు రాహుల్ నిరా కరించినట్టు పార్టీ వర్గాల తాజా సమాచారం. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం ముగ్గురి పేర్లు పరిశీలనలోకి తీసుకున్నట్టు చెబుతున్నారు. కుమారి సెల్జా, గౌరవ్ గొగోయ్, మనీష్ తివారీ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. ఇటీవల వెలువడిన లోకసభ ఎన్నికల ఫలితాల్లో 'ఇండియా' కూటమి 232 సీట్లు గెలుచుకోగా, వాటిలో కాంగ్రెస్ 99 సీట్లతో ఆధిక్యత చాటుకుంది. దీంతో లోక్‌సభలో ప్రతిపక్ష నేత పోస్ట్ కాంగ్రెస్‌కు ఖాయమైంది. రాహుల్ ఆ బాధ్యతలు తీసుకుంటే ఆయనకు క్యాబినెట్ ర్యాంక్ లభించడంతో పాటు కూటమి నేతల మధ్య మంచి సమన్వయం సాధించే వీలుంటుందని కాంగ్రెస్ అభిప్రాయంగా ఉంది. అయితే అందుకు రాహుల్ సుముఖంగా లేరని తెలుస్తోంది. 2019లో కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి తప్పుకున్న తర్వాత నుంచి రాహుల్ ఏ పదవిని చేపట్టేందుకు ఆసక్తి కనబరచడం లేదు. ఇకపోతే పోటీ చేసిన రెండు లోక్‌సభ నియోజకవర్గాల్లోనూ ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఏదో ఒక నియోజకవర్గాన్ని వదులుకోవాల్సి ఉండటంతో కీలక ప్రకటనకు సిద్ధమవుతున్నారు. గాంధీ కుటుంబ నియోజకవర్గంగా ఉన్న ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలి సీటును ఉంచుకుని, కేరళలో గెలిచిన వయనాడ్ సీటును రాహుల్ వదులుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. దీనిపై కాంగ్రెస్ పార్టీ సమావేశమై ఒక నిర్ణయాన్ని ప్రకటించనుంది. రాహుల్ ఏ నియోజకవర్గాన్ని వదులుకుంటున్నారనే సమాచారాన్ని లోక్‌సభ సెక్రటేరియట్‌కు తెలియజేయడానికి సోమవారమే చివరిరోజు కావడంతో వయనాడ్ వదులుకునేందుకు సిద్దమయ్యారని సమాచారం.

## వైసిపికి శిద్ధా రాజీనామా

(మొదటిపేజీ తరువాయి)

పార్టీకి రాజీనామా చేసి.. తన రాజీనామా లేఖను అధినేత జగన్ మోహన్ రెడ్డికి పంపారు. వ్యక్తిగత కారణాల రీత్యా పార్టీ నుంచి తప్పుకుంటున్నట్లు శిద్ధా ప్రకటన కూడా చేశారు. 2019 ఎన్నికల్లో ఒంగోలు ఎంపీగా పోటీచేసిన శిద్ధా ఓడిపోయి.. వైసీపీ అధికారంలోకి రాగానే కండువా కప్పేసుకున్నారు. వైసీపీలో చేరాక పెద్దగా ప్రాధాన్యత కూడా ఏమీ లేకపోవడం ఆఖరికి ఎమ్మెల్యే టికెట్ కూడా రాకపోవడంతో ఇక పార్టీలో ఉన్నా ప్రయోజనమేమీ లేదని ఇలా రాజీనామా చేసినట్లుగా అనుచరులు చెప్పుకుంటున్నారు. మొన్నటి ఎన్నికలకు ముందు టీడీపీలోకి వచ్చి దర్శి టికెట్ కోసం ఈయన గట్టి ప్రయత్నాలే చేసినట్టుగా ఆలస్యంగా వెలుగుచూసింది. అయితే.. అప్పుడే వద్దన్న టీడీపీ పెద్దలు.. ఇప్పుడు అస్సలు పార్టీలోకి నో ఎంట్రీ అని తేల్చి చెప్పేశారు. సీఎం చంద్రబాబు, నారా లోకేష్‌ను కలిసి టీడీపీ కండువా కప్పుకోవడానికి శిద్ధా ప్రయత్నాలు చేసినప్పటికీ ఎలాంటి మొహమాటం లేకుండా చేరికను అంగీకరించలేదు.

## సొంతంగానే కరెంట్ బిల్లుల చెల్లింపు

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యేలు తమ సొంత డబ్బుతో కరెంట్ బిల్లులు చెల్లించుకోవాల్సి ఉంటుందని వెల్లడించారు. జూలై 1 సీఎంగా తానూ, సీఎస్ ఈ రూల్ పాటిస్తామని చెప్పారు. రాష్ట్ర సెక్రటేరియట్ కాంప్లెక్స్‌లో జరిగిన కార్యక్రమంలో అస్సాం సీఎం ఈ ప్రకటన చేశారు. అనంతరం ఆయన ట్వీట్ కూడా చేశారు. 75 ఏళ్లుగా మన మంత్రులు, ప్రభుత్వ సీనియర్, సచివాలయ అధికారుల నివాసాలకు కరెంట్ బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తుంది. ప్రజలు చెల్లించే టాక్స్ సొమ్ముతో ప్రభుత్వ అధికారులకు విద్యుత్తు బిల్లులు చెల్లించే వీఐపీ సంస్కృతికి ముగింపు పలుకుతున్నాం.ఇదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులంతా వారి విద్యుత్ వినియోగానికి అయ్యే బిల్లులను చెల్లించాల్సి ఉంటుంది అని ట్వీట్ లో వెల్లడించారు. దీనివల్ల విద్యుత్ బోర్డుకి వచ్చే నష్టాలను నివారించవచ్చని, బదులుగా వారు విద్యుత్ ఛార్జీలను పెంచాల్సిన అవసరం ఉండదని సీఎం పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ సంస్థలను క్రమంగా సోలార్ పవర్‌కి తరలించడమే తమ లక్ష్యమని అన్నారు సీఎం.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీలు, విశ్వవిద్యాలయాల నుండి ఈ పనిని ప్రారంభిస్తామని తెలిపారు.

## తాడేపల్లి ప్యాలెస్‌కు ప్రైవేట్ సెక్యూరిటీ

**అమరావతి, జూన్ 17 (ఆంధ్రపత్రిక):** ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ నివాసం ఉంటున్న తాడేపల్లిలోని ఇంటి దగ్గర ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేసుకున్నారు. హైదరాబాద్ లోటస్ పాండ్‌లోని ఇంటి ఎదుట ఆక్రమణల తొలగింపు తర్వాత.. తాడేపల్లిలోని ఇంటి విషయంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. సీఎం హోదాలో ఇప్పటి వరకు హైదరాబాద్ లోటస్ పాండ్ ఇంటికి సైతం ఏపీ సర్కార్ సెక్యూరిటీ ఇచ్చింది.

# నా మనసంతా పోలవరమే

(మొదటిపేజీ తరువాయి)

ఎలాంటి ఆటంకాలు రాకూడదనే ఉద్దేశంతో తెలంగాణలోని ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసేలా ఆనాడు కేంద్రాన్ని ఒప్పించాను. ప్రాజెక్టు మొదలు పెట్టిన దగ్గర నుంచి ఎన్నో సంక్షోభాలు ఎదురయ్యాయి. జాతీయ ప్రాజెక్టుగా విభజన చట్టంలో చేర్చడంతో తెదేపా హయాంలోనే 72 శాతం ప్రాజెక్టును పూర్తి చేశాం. 15 లక్షల క్యూసెక్కులు స్పిల్ వేపై డిశ్చార్జ్ అవుతాయని అన్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తొలిసారిగా పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్పిల్‌వే, కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ పనుల పురోగతి వివరాలను జలవనరుల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మీడియాతో చంద్రబాబు మాట్లాడారు. రాజకీయాల్లో ఉండదగని వ్యక్తి వచ్చి రాష్ట్రానికి శాపంగా మారారు. వైకాపా ప్రభుత్వం రాగానే రివర్స్ టెండరింగ్ చేపట్టారు. ఏజెన్సీతోపాటు సిబ్బందినీ మార్చారు. డయాఫ్రమ్ వాల్‌ను గత ప్రభుత్వం కాపాడుకోలేదు. పోలవరం విషయంలో జగన్ క్షమించరాని తప్పులు చేశారు. ఈ ప్రాజెక్టుపై నేను వందసార్లు సమీక్షించా.. 30 సార్లు సందర్శించా. రూ.446 కోట్లతో మరమ్మతులు చేసినా బాగవుతుందనే పరిస్థితి లేదు. సమాంతరంగా డయాఫ్రమ్ వాల్ కడితే రూ.990 కోట్లు ఖర్చవుతుంది. గతంలో ప్రాజెక్టు నిర్మాణం కొనసాగి ఉంటే 2020 చివరి నాటికి పూర్తయ్యేది. పోలవరం పూర్తికి నాలుగు సీజన్లు కావాలని అధికారులు చెబుతున్నారు. అన్నీ సవ్యంగా జరిగితేనే నాలుగేళ్లు పడుతుందని అధికారులు అంటున్నారని అన్నారు. ఎలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండకూడదో ఇదొక కేస్ స్టడీ. రూ.వేల కోట్ల ప్రజాధనం వృథా అయ్యింది. అప్పుడే ప్రాజెక్టు చేపడితే తక్కువ ఖర్చుతో పూర్తయ్యేది. ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం పెరిగింది. నష్టం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీని మార్చవద్దని కేంద్రం రాష్ట్రానికి చెప్పింది. అలా మార్చితే ప్రాజెక్టుకు జవాబుదారీ తనం




ఉండదని చెప్పారు. ఏజెన్సీలను మార్చడమే ప్రాజెక్టు ఆలస్యానికి కారణం. దీనికి బాధ్యత ఎవరు తీసుకుం టారు?. ప్రజలనే కాదు, మీడియాను, ప్రతిపక్ష నేతగా నన్ను కూడా ఇక్కడికి రానీయలేదు. ప్రస్తుతం ప్రాజెక్టు అంతా క్లిష్టంగా మారి పోయింది. ఈ చిక్కుముడులు అన్నీ విప్పే ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రాజెక్టు ద్వారా నదులు అనుసంధానం చేసి రాష్ట్రంలోని ప్రతీ ఎకరాకు నీరు ఇవ్వాలని కలలు కన్నా. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి చెందిన ప్రాజెక్టు ఇదని చంద్రబాబు అన్నారు. ఇక డ్యామ్ ఎత్తు 45.72 మీటర్ల డ్యాం ఎత్తు ఉంటే 194 టీఎంసీల నీరు నిల్వ ఉం టుందని, ఆ ఎత్తును తగ్గించడానికి ప్రయత్నించారని చంద్రబాబు అన్నారు. స్పిల్ వే ద్వారా 50 లక్షల క్యూసెక్కుల నీరు వెళ్లేలా డిజైన్ చేశామని, చైనాలో త్రీ గార్జియస్ ప్రాజెక్టు ద్వారా మాత్రమే అంత ఎక్కువ వాటర్ డిశ్చార్జి అవుతోందని పేర్కొన్నారు.రాజకీయాల్లో ఉండ తగని వ్యక్తి రాజకీయాల్లోకి వస్తే ఇలాగే జరుగుతుందని మాజీ సీఎం జగన్‌పై సీఎం చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. 'ఆయన రావడం తప్పు కాదు. క్షమించరాని నేరం. అప్పటి నా కష్టాన్ని బూడిదలో పోసిన పన్నీరు చేశారు. వైసీపీ ప్రభుత్వం రావడమే రివర్స్ టెండరింగ్ అన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు రోజుల్లోనే కాంట్రాక్టు ఏజెన్సీని మార్చేశారు. 2020 వరదల్లో డయా ఫ్రం వాల్ 35 శాతం పాడయ్యింది. రూ.480 కోట్లతో అత్యవ సరం గా నిర్మిస్తే దానిని అలా చేశారు' అని వివరించారు.పోలవరం ప్రాజె క్టు డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని సీఎం చంద్రబాబు వివరించారు. కొంతమేర కాపర్ డ్యాం కట్టకపోవడంతో వరద తాకిడికి డయాఫ్రం వాల్ దెబ్బతిందని వివరించారు. దెబ్బతిన్న దానికి సమాంతరంగా మరోటి నిర్మిస్తే రూ.447 కోట్లు వ్యయం అవుతుందని, మొత్తం అంతా కట్టాలంటే రూ.990 కోట్లు అవుతుందని చెప్పారు. రెండు కాపర్ డ్యామ్‌లను రూ.550 కోట్లతో నిర్మించారని పేర్కొన్నారు. రూ.2 వేల కోట్లు కాపర్ డ్యాం గ్యాప్ నిర్మాణానికి అవుతుందని, ఇప్పుడు ప్రాజెక్టు పూర్తి కావాలంటే 4 ఏళ్ల సమయం పడుతుందని చెబుతున్నారని తెలిపారు. కాపర్ డ్యాం సీపేజీలు ఉన్నాయి.. వరదలు వస్తే మరింత నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంత నష్టం చేయాలో అంత నష్టం ప్రాజెక్టుకు చేకూర్చారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం ఏడాదికి సరాసరిన రూ.13,683 కోట్లు ఖర్చు చేశామని, పోలవరం ప్రాజెక్టులో ఎలాంటి రహస్యాలు లేవు.. కేస్ స్టడీగా అందరికీ తెలియాలి చంద్రబాబు వివరించారు. ప్రాజెక్టు పూర్తిగా అస్తవ్యస్తమైందని, ప్రాజెక్టు కొట్టుకుపోతే ఇక రివర్స్ టెండరింగ్ ఏమిటీ? అని చంద్రబాబు ప్రశ్నించారు. కాపర్ డ్యాం గ్యాప్‌లు నింపే సమయంలోనే కాంట్రాక్టర్‌ను మార్చేశారని, పోల వరం ప్రాజెక్టు గురించి ఏమీ తెలియకపోవడం అతని ఇజం, మూర్ఖ త్వం అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ సరిగ్గా అమలు చేయకుండా ప్రాజెక్టుని మరింత క్లిష్టంగా మార్చారని మండిపడ్డారు. మొత్తంగా పోలవరం ప్రాజెక్టుకి సంబంధించి చాలా సమస్యలు ఉన్నాయని, వాటన్నింటిని పరిష్కరించాల్సిన అవసరం ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. జగన్ రాజకీయాల్లో ఉండదగిన వ్యక్తి కాదని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

## రాజకీయాల్లోకి శశికళ ప్రవేశం

(మొదటిపేజీ తరువాయి)

అయిపోలేదని.. ఇంకా పోరాడే సత్తా ఉందని చెబుతున్నారు శశికళ. 2026లో తమిళనాడులో అమ్మ పాలనను తీసుకొస్తానంటున్నారు. త్వరలోనే ప్రజల్లోకి వచ్చి పర్యటిస్తానని వారికి భరోసా కల్పిస్తామని అన్నారు. ప్రస్తుతం శశికళ అన్నాడీఎంకేలో లేకపోయినా.. ఆ పార్టీని రక్షించేది తాను మాత్రమే అంటున్నారు. డీఎంకే కోరల నుంచి తమిళనాడు ప్రజలను కాపాడాలంటే.. అన్నాడీఎంకే రావాల్సిన పరిస్థితి ఉందంటున్నారు శశికళ. అసలు రాజకీయాలే వద్దనుకున్న శశికళ, అసలు శశికళే వద్దనుకున్న అన్నాడీఎంకే వర్గాల మనసు మారిందా..? మూడు ముక్కలైన రెండాకుల పార్టీ మళ్ళీ ఒక్కటవుతుందా..? శశికళ అందుకు సిద్దంగా ఉన్నారా? అంటే అవుననే వాదన బలంగా వినిపిస్తోంది. అందుకు అనేక కారణాలు కళ్లముందు కనబడుతున్నాయి. జయలలిత మరణం తర్వాత శశికళ సారథ్యంలో ఎడపాడి పలనీ స్వామి సిఎం అయ్యారు.. శశికళ జైలుకి వెళ్లాక సీన్ మారింది. పలనీ ప్లేట్ మార్చారు. శశికళను పార్టీ చీఫ్ పదవి నుంచి, పార్టీ నుంచి తొలగించారు. ఆ తర్వాత పరిణామాల్లో మాజీ సీఎంలు ఓ పన్నీర్ సెల్వం, పలనీ స్వామి రెండుగా విడిపోయారు. శశికళ మేనల్లుడు టీటీవీ దినకరన్ అమ్మా మక్కల్ మున్నేట్ర కళగం ని స్థాపించారు. అంటే అన్నాడీఎంకే ఓటు బ్యాంకు మూడుగా చీలిపోయింది. కొందరు అన్నాడీఎంకే మాజీ ఎంపీలు బీజేపీ గూటికి కారడంతో లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి డ్యామేజ్ మరింత పెరిగింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే అధికారంలోకి రాగా.. అన్నాడిఎంకే 64 స్థానాలకు పరిమితం అయ్యింది. తాజా లోకసభ ఎన్నికల్లో తమిళనాడు, పుదుచ్చేరిలోని 40 కి 40 స్థానాల్లో డీఎంకే కూటమి విజయం సాధించింది. డీఎంకే పట్ల వ్యతిరేకత ఉన్నా అన్నాడిఎంకె ఓటు బ్యాంకు మూడుగా చీలడంతో డీఎంకే కూటమికి కలిసొచ్చింది. అందుకే అన్నాడీఎంకే మళ్ళీ అధికారంలోకి రావాలంటే మూడు ముక్కలైన పార్టీ అంతా ఏకతాటిపైకి రాక తప్పదు అంటోంది చిన్నమ్మ. అన్నాడిఎంకెలో కూడా కీలక నేతలు అందుకు సమ్మతిస్తున్నట్లు సంకేతాలు ఇస్తున్నారు. ఏపీఎస్, ఓపిఎస్ కూడా ఇందుకు సిద్ధం కావాలని, లేదంటే డీఎంకేని కొట్టడం సాధ్యం కాదన్న వాదన బలంగా వినిపిస్తోంది. అయితే అన్నాడీఎంకేపై శశికళ నీడకూడా పడకూడదని కోరుకునే సీనియర్ నేతలు అన్నాడీఎంకేలో చాలా మందే ఉన్నారు. అన్నా డీఎంకే శశికళ చేతికి వెళితే ఇక తమ రాజకీయ భవితవ్యం ముగిసిపోయినట్లేనని వారు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో అన్నాడీఎంకేను తన ఆధీనంలోకి తీసుకోవడం శశికళకు అంత ఈజీ పనికాదు. అటు నటుడు విజయ్ కూడా తమిళగ వెత్రి కళగం స్థాపించి 2026 ఎన్నికల టార్గెట్‌గా ప్రజల్లోకి వస్తున్నారు.. ఈ నేపథ్యంలో శశికళ అడుగులు ముందుకు వేస్తున్నారు.. శశికళ ప్రయత్నాలు ఏమేరకు సఫలం అవుతాయో చూడాల్సివుంది.

## రైలు ప్రమాదంపై సిఆర్ఎస్ విచారణ

**- రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి**

**- ఘటనా స్థలికి బైకుపై వచ్చిన మంత్రి**



**కోల్‌కతా,జూన్ 17 :** పశ్చిమ బెంగాల్‌లోని రంగపానిలో సోమవారం ఉదయం జరిగిన ప్రమాదానికి కారణాలపై రైల్వే భద్రత కమిషనర్ (సిఆర్ఎస్) దర్యాప్తు ప్రారంభించినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రంగపాని స్టేషన్‌లో కాంచన్‌జంగ ఎక్స్‌ప్రెస్‌ను ఒక గూడ్స్ రైలు వెనుక నుంచి ఢీకొన్న సంగతి విదితమే. ప్రమాదానికి దారి తీసిన పరిస్థితులు పునరావృతం కాకుండా నివారించేందుకు చర్యలు తీసుకోగలమని మంత్రి తెలిపారు. తక్కిన దేశంతో ఈశాన్య భారతాన్ని అనుసంధానించే ఈ కీలక మార్గంలో రైలు సర్వీసుల పునరుద్ధరణకు రైల్వేలు అగ్ర ప్రాధాన్యం ఇచ్చినట్లు ఆయన ఉద్ఘాటించారు. సిలిగురిలోని న్యూ జల్పాయిగురి స్టేషన్ సమీపంలోని రంగపానిలో ప్రమాద స్థలంలో విలేకరులతో వైష్ణవ్ మాట్లాడుతూ, 'ప్రమాదంపై రైల్వే భద్రత కమిషనర్ సమగ్ర దర్యాప్తు జరుపుతారు' అని చెప్పారు. రక్షణ, సహాయ కార్యక్రమాలు పూర్తి అయ్యాయని మంత్రి ధ్రువీకరించారు. ఇకపోతే జిల్లాలో సోమవారం ఉదయం జరిగిన ఘోర రైలు ప్రమాదం ఘటనలో మృతుల సంఖ్య 15కు చేరుకుంది. సమాచారం తెలిసిన వెంటనే కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఢిల్లీ నుంచి బాగ్డోగ్రా విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి బైక్‌పై ఘటనా స్థలికి చేరుకున్నారు. పరిస్థితిని సమీక్షించిన వెంటనే నేరుగా క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్న ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. రైలు ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుపుతామని ఈ సందర్భంగా మీడియా మాట్లాడుతూ అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. 'రెస్క్యూ ఆపరేషన్ పూర్తయింది. రెస్టొరేషన్ పనిపై దృష్టి సారించాం' అని తెలిపారు. ప్రమాద ఘటనపై విపక్షాల విమర్శలపై అడిగినప్పుడు..ఇది రాజకీయాలకు సమయం కాదని సున్నితంగా వారించారు. కాగా, రైలు ప్రమాద ఘటనలో మరణించిన వారిలో గూడ్స్ రైలు లోకోపైలట్, ఎక్స్‌ప్రెస్ రైలు గార్డ్‌తో సహా ముగ్గురు రైల్వే ఉద్యోగులు కూడా ఉన్నారని అధికారులు ధ్రువీకరించారు.

## మస్క్ వ్యాఖ్యల దుమారం..

(మొదటిపేజీ తరువాయి)

నివారించవచ్చు అంటూ పేర్కొన్నారు. అమెరికాలోని ప్యూర్టో రికోలో ఇటీవల నిర్వహించిన ప్రైమరీ ఎన్నికల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయి అన్న ఆరోపణలపై ఎక్స్ వేదికగా మస్క్ స్పందించారు. ... ఈవీఎంల వార్ ఈవీఎంలను వ్యక్తులు లేదా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో హ్యాక్ చేసే ప్రమాదం ఉందని, ఇది దేశానికి నష్టాన్ని కలిగిస్తుందని మస్క్ అభిప్రాయపడ్డారు .ఇక దీంతో మస్క్ చేసిన వ్యాఖ్యలపైన భారతదేశంలో దుమారం రేగింది. ఎలాన్ మస్క్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పెద్ద యుద్ధమే మొదలైంది. మస్క్ చేసిన వ్యాఖ్యల పైన బిజెపి కాంగ్రెస్ నేతలు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. ఒకరకంగా ఇది ఈవీఎం వార్ కు కారణంగా మారింది. ఈవీఎంల హ్యాకింగ్‌పై స్పందించిన కేంద్ర మాజీ మంత్రి ఎలాన్ మస్క్ కు సవాల్ చేసిన బీజేపీ ఎంపీ పురందేశ్వరి ఇక ఇదే క్రమంలో తాజాగా ఎలాన్ మస్క్ ఈవీఎంల విషయంలో చేసిన వ్యాఖ్యల పైన బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి చాలెంజ్ విసిరారు. ఈవీఎంలు హ్యాక్ చేయొచ్చన్న మస్క్ వ్యాఖ్యల పైన స్పందించిన ఆమె ఎలాన్ మస్క్ ను భారత ఎన్నికల సంఘం భారత్ కు ఆహ్వానించాలని సూచించారు. ఈవీఎంల హ్యాకింగ్ నిరూపణకు మస్క్‌కు అవకాశం ఇవ్వాలని పురందేశ్వరి అభిప్రాయపడ్డారు. ఈసీ మస్క్‌కు ఈవీఎం హ్యాక్ చేసే అవకాశం ఇవ్వాలన్న పురందేశ్వరి ఇప్పటికే ఈవీఎంలపై పరిశోధనలకు చాలామందికి ఈసీ అవకాశం ఇచ్చిందని, మస్క్ కు కూడా ఇవ్వాలని ఆమె కోరారు. ఇప్పటివరకు ఎవరూ ఈవీఎంలను హ్యాక్ చేయలేకపోయారని పురందేశ్వరి గుర్తు చేశారు. ఎలాంటి ఈవీఎంనైనా హ్యాక్ చేయొచ్చు అన్న మస్క్ వ్యాఖ్యల నేపథ్యంలో బిజెపి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, దమ్ముంటే నిరూపించాలంటూ ఎలాన్ మస్క్‌కు సవాల్ విసిరారు. ఎలాన్ మస్క్‌పై బీజేపీ దాడి సోషల్ మీడియా వేదికగా ఆమె చేసిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. ఇక మరోవైపు మస్క్ చేసిన పోస్ట్ పై ఇప్పటికే కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ కూడా తన స్పందన తెలియజేశారు. అప్పుడైతే టెస్లా కార్లను కూడా హ్యాక్ చెయ్యొచ్చు అన్నారు. ఈవీఎంల హ్యాకింగ్ ఇండియాలో సాధ్యం కాదన్నారు.

## స్పీకర్ పదవి కోసం కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

సాగుతోంది. సమర్థుడైన వారే స్పీకర్‌గా ఉంటే మంచిది. ఈక్రమంలో సమర్థులకు పదవు లు ఇచ్చేందుకు బాబు కసరత్తు చేస్తున్నట్లుగా సమాచారం. మాజీమంత్రి , సీనియర్ నేత అయ్యన్న పాత్రుడుకు స్పీకర్ పదవి ఇచ్చే అవకావం ఉందని ప్రచారం సాగుతోంది. మంత్రి పదవి రాకపోవడంతో ఆయన కొంత అసంతృప్తిలో ఉన్నారు. దీంతో ఆయనకు స్పీకర్ పదవి వస్తుందని అంటున్నారు. ఈ క్రమంలో జనసేనకు మరో కీలక పదవి వరించే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. ఇప్పటికే మంత్రివర్గంలో జనసేనకు సముచిత స్థానం కల్పించారు. మూడు మంత్రిపదవులు ఇచ్చారు. పవన్ కల్యాణ్‌కి ఉప ముఖ్యమంత్రి చేశారు. ఈ క్రమంలోనే మరో కీలకమైన బాధ్యతను జనసేన నేతలకు అప్పగించాలని చంద్రబాబు యోచిస్తున్నట్టు తెలుస్తోంది. జనసేన 21 ఎమ్మెల్యే స్థానాల్లో విజయం సాధించింది. దీంతో వాళ్లకు మూడు మంత్రిపదవులు దక్కాయి. దీంతోపాటు ఉప ముఖ్యమంత్రి పదవి కూడా వరించింది. ఇప్పుడు డిప్యూటీ స్పీకర్ పదవిని కట్టబెట్టాలని చంద్రబాబు ఆలోచిస్తున్నారు. ఈ రేసులో తాడేపల్లి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ద ప్రసాద్ ఉన్నట్టు తెలుస్తోంది. చివరి నిమిషంలో లోకం మాదవి పేరు కూడా పరిశీలనలోకి వచ్చింది. ఇప్పటి వరకు స్పీకర్ ఎవరనేది తేలలేదు. చాలా మంది పేర్లు వినిపిస్తున్నప్పటికీ అయ్యన్న పాత్రుడు పేరు దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. తన సన్ని హితుల వద్ద కూడా ఈ విషయాన్ని అయ్యన్న ప్రస్తావించినట్టు చెప్పుకుంటున్నారు. స్పీకర్ పదవి అయ్య న్నకు దాదాపు ఖరారు అయిపోయిందని అంటున్నారు. ఇప్పుడు డిప్యూటీ కూడా బుద్దప్రసాద్, బొలిశోట్టి, లోకం మాధవిలో ఒకరి ఖరారు కానుంది. బుధవారం నుంచి తొలి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. మొదట ప్రొటెం స్పీకర్‌గా సీనియర్ నాయకుడు ఉంటారు. ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ప్రమాణం చేయిస్తారు. అనంతరం స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎంపిక జరుగుతుంది. మరోవైపు చీఫ్‌విప్ పదవి టీడీపీ సీనియర్ నేత దూళ్లిపాళ్ల నరేంద్రకు ఇవ్వనున్నారని సమాచారం.

# విషాదం

(మొదటిపేజీ తరువాయి)

అవకాశం ఉంది. అసోంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సీల్దాకు వెళ్తున్న కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ సిలిగురి దాటిన తర్వాత రంగ్‌పనీర్ స్టేషన్ సమీపంలో ప్రమాదానికి గురైందని చెబుతున్నారు. ఈ ప్రమాదంలో రైలు వెనుక భాగంలో ఉన్న మూడు బోగీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో రెండు ప్రయాణీకుల బోగీలు, ఒక పార్సిల్ బోగీ దెబ్బతిన్నట్లు రైల్వేశాఖ నుంచి సమాచారం అందింది. ఈ ఘటనలో మరికొంత మంది గాయపడగా, క్షతగాత్రులను ఆసుపత్రులకు తీసుకెళ్లారు. రెస్క్యూ టీమ్‌లు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. ఈ ప్రమాదం నేపథ్యంలో ఆ ప్రాంతంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించి చీ వేదికగా ఓ పోస్ట్ చేశారు. డార్జిలింగ్ జిల్లాలోని ఫన్సిదేవా ప్రాంతంలో జరిగిన విషాద రైలు ప్రమాదం గురించి తెలుసుకుని షాక్ అయ్యానని తెలిపారు. కాంచనజంగా ఎక్స్‌ప్రెస్‌ను గూడ్స్ రైలు ఢీకొట్టింది. ఈ నేపథ్యంలో వైద్యులు, అంబులెన్స్‌లు, విపత్తు బృందాలు రెస్క్యూ, రికవరీ, వైద్య సహాయం కోసం స్థలానికి చేరుకున్నాయని, యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారని వెల్లడించారు. వైద్యులు, అంబులెన్స్‌లు, విపత్తు బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు ప్రారంభించినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. కాంచన్‌జంగా ఉన్న అదే ట్రాక్‌పై వెనకనుంచి వచ్చిన ఓ గూడ్స్ రైలు బలంగా ఢీ కొట్టింది. దీంతో కాంచన్‌జంగా రైలుకు చెందిన ఓ బోగీ గాల్లోకి లేచింది. ప్రమాద తీవ్రతకు గూడ్స్ రైలు బోగీలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు సైతం పట్టాలు తప్పాయి. ఘటనాస్థలి వద్ద చెల్లాచెదురుగా పడి ఉన్న రైలు బోగీలు చూస్తే ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందో తెలుస్తోంది. ఈ ఘటనలో మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు భావిస్తున్నారు.రెండు రైళ్లు ఢీ కొట్టడంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ రూట్‌లో వెళ్లే పలు రైళ్లను అధికారులు దారి మళ్లించారు. మరికొన్నింటిని రద్దు చేశారు. మరోవైపు ఈ ఘటనపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. ఎన్ఎఫ్ఆర్ జోన్‌లో దురదృష్టకర ప్రమాదం జరిగిందన్నారు. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు చెప్పారు. రైల్వే, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందా లు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

**రైలు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి**

పశ్చిమ బెంగాల్‌లో సోమవారం ఉదయాన్నే ఘోర రైలు ప్రమాదం జరిగింది. రెండు రైళ్లు ఢీ కొన్న ఘటనలో మృతుల సంఖ్య 15కి చేరింది. దాదాపు 60 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 'డార్జిలింగ్‌లో జరిగిన రైలు ప్రమాదంలో పలువురు మరణించిన వార్త బాధ కలిగించింది.మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా' అని రాష్ట్రపతి ఎక్స్‌లో పేర్కొన్నారు. రైలు ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ సైతం విచారం వ్యక్తం చేశారు. 'బెంగాల్‌లో జరిగిన రైలు ప్రమాదం బాధాకరం. బాధిత కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి' అని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి 2 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గాయపడిన వారికి రూ.50వేలు ఇస్తామని పీఎంఓ తెలిపింది.



# 'పోలవరం' ఏపీ జీవనాడి

## పోలవరం ప్రాజెక్ట్ సందర్శించిన చంద్రబాబు నాయుడు



## వైభవంగా ధ్వజారోహణం

### ప్రారంభమైన శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

**తిరుమల, జూన్ 17 (ఆంధ్రప్రత్రిక) :** అప్ప లాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు సోమవారం ధ్వజా రోహణం తో వైభవంగా ప్రారంభమయ్యాయి. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వా నిస్తూ ఉదయం 6.55 నుండి 7.25 గంటల వరకు మిథున లగ్నంలో వైఖానసాగమో క్తంగా ధ్వజారోహణ ఘట్టం జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయి ద్యాలు, భక్తుల గోవిందనా మస్మరణ నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంతకు ముందు ఉదయం 6.20 నుండి 6.55 గంటల వరకు స్వామివారి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. అనంతరం ధ్వజ స్తంభం వద్ద విశేష పూజా కార్యక్రమాలు జరి గాయి. అంతకుముందు భేరితాడనం, భేరి పూజ, ధ్వజపటం, నవసంధి, శ్రీవారి మాడ వీధి ఉత్సవం, ఆస్థానం నిర్వహించారు. ఇందులో వైఖానస శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి నూతన వస్త్రంపై లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్ష్యం. కంకణభట్టార్ శ్రీ సూర్యకుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు వేడుకగా స్నపన తిరుమం జనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు, పసుపు, చందనంలతో అభిషేకం జరిగింది. సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు ఊంజల్‌సేవ, రాత్రి 7 నుండి 8 గంటల వరకు పెద్ద శేషవాహన సేవ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఇఓ గోవింద రాజన్, ఏఈఓ రమేష్, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## అమరావతి రైతులకు శుభాకాంక్షలు

### ఒంగోలు చేరిన అమరావతి రైతుల పాదయాత్ర శుభాకాంక్షలు తెలిపిన మాగుంట



**ఒంగోలు, జూన్ 17 (ఆంధ్రప్రత్రిక) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అమరావతి ఏ ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా ప్రకటించిన సందర్భంగా రాజధాని అమరావతి గ్రామమైన వెంకటపాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి మొక్కు తీర్చుకోవడానికి కాలినడకన బయలుదేరిన 14 మంది బృందాన్ని ఒంగోలులోని విష్ణ ప్రియ ఫంక్షన్ హాల్‌లో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ యాత్రలో పాల్గొన్న అమరావతి రైతులు ఆలపాటి బాలచంద్రరావు, చేరెడ్డి జనార్దనరావు,ముప్పవరపు వెంకటేశ్వరరావు, వెల్లంకి కృష్ణమోహన్, తల్లం శేఖర్, జొన్నలగడ్డ భాస్కరరావు, పువ్వాడ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కోడెల మరణానికి జగనే కారణం

- లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ
- విలువైన వస్తువులను ప్రభుత్వానికి లెక్క చెప్పాలి
- జగన్‌కి ప్రజల సొమ్ము మీద మోజు తీరలేదు
- ఘాటు వ్యాఖ్యలు చేసిన నెట్టెం రఘురామ్



**జగ్గయ్యపేట, జూన్ 17 (ఆంధ్రప్రత్రిక) :** జగన్ ఒక ఫర్నిచర్ దొంగ. అధికారంలో ఉండగా లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసిఅవి చాలదు అన్నట్లు ప్రభుత్వ సొమ్ముతో కొన్న ఫర్నిచర్ కూడా దొంగతనం చేశాడు. జగన్ ఇంట్లోని ఫర్నీచర్.. విలువైన వస్తువులను ప్రభుత్వానికి లెక్కచెప్పి అప్పజెప్పాలి. జగ్గయ్యపేటలో పత్రికా ప్రకటన ద్వారా ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టినా జగన్‌కి ప్రజల సొమ్ము మీద మోజు తీరలేదు. అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లి క్యాంపు కార్యాలయాన్ని సచివాలయ ఫర్నిచర్ తో నింపేసాడు. పదవి ఊడిపోయాక ఆ ఫర్నిచర్ తిరిగి ప్రభుత్వానికి ఇచ్చివేయకుండా సొంత ఇంట్లో ప్రభుత్వ సొమ్ముతో సకల సౌకర్యాలు అమర్చుకొని ప్రజాధనాన్ని లూటీ చేశారు. చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్షంలో ప్రజావేదికను ప్రభుత్వ స్థలంలో తను ముఖ్యమంత్రిగా కట్టించగా అందులో ప్రజా దర్బార్ ను ప్రతిరోజు నిర్వహించే వారిని కావాలంటే ప్రభుత్వాన్ని వాడుకోమని సలహా ఇచ్చి లేకపోతే బాధ్యత గల ప్రతిపక్షంగా తనకు ఇవ్వమని చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని అడిగితే జగన్ కనీసం 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి విజ్ఞప్తి పట్టించుకోకపోగా దానిని కూల్చివేసి తన వికృత బుద్ధిని బయట పెట్టుకున్నారని దుయ్యబట్టారు. అసెంబ్లీలో ఉన్న ఒక కుర్చీ, సోపా తన క్యాంప్ కార్యాలయంలో ఉందని మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్‌పై కేసు పెట్టిన వైసీపీ ప్రభుత్వం.. ఆయనను దొంగగా ముద్ర వేసి ఆత్మహత్య చేసుకునేలా చేశారని కోడెల మరణానికి జగనే కారణమని నెట్టెం రఘురామ్‌లి ఆరోపించారు.అసెంబ్లీలో ఉన్న ఒక కుర్చీ, సోపా తన క్యాంప్ కార్యాలయంలో ఉందని మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ ప్రభుత్వానికి సమాచారం ఇచ్చిన మూడు నెలలు ఆగి ఆయనను దొంగగా ముద్ర వేసి కేసు పెట్టిన వైసీపీ ప్రభుత్వం ఆత్మహత్య చేసుకునేలా చేశారని కోడెల మరణానికి జగనే కారణమని, కోడెల మాదిరి జగన్‌కు ఆత్మగౌరవం ఉందనుకోవట్లేదని అన్నారు. జగన్.. ఏ అఘాయిత్యం చేసుకోవద్దని ఫర్నీచర్, ఇతర విలువైన వస్తువులను.. ప్రభుత్వానికి అప్పగిస్తేచాలని ఈ సందర్భంగా అన్నారు. జగన్‌కు సిగ్గు ఎగ్గు ఏమీ ఉండదని అన్ని దులుపుపోయే మనిషిని ఈ సందర్భంగా నెట్టెం రఘురామ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో ఉన్న ఒక కుర్చీ, సోపా తన క్యాంప్ కార్యాలయంలో ఉందని మాజీ స్పీకర్ కోడెల ప్రభుత్వానికి సమాచారం ఇస్తే అవి ఏమీ పట్టించుకోకుండా శివప్రసాద్‌పై కేసు పెట్టి మానసిక క్షోభకు గురిచేసిందని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పుడు ఏకంగా జగన్ ఇంట్లోనే ప్రభుత్వ ఫర్నీచర్ ఉంటే ఏం సమాధానం చెబుతారని ప్రజలు పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారని ఈ సందర్భంగా జగన్‌ను ప్రశ్నించారు జగన్ క్యాంపు నివాసానికి సెక్యూరిటీ, ఫర్నిచర్ రూపేన రూ. 15 కోట్ల 65 లక్షల వ్యయం చేసి ప్రజాధనాన్ని లూటీ చేశారని ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు 2024 ఎన్నికల్లో కనీసం ప్రతిపక్ష హోదా కూడా రాకుండా ప్రజలు తీర్పు ఇవ్వడంతో ఇప్పుడు తన క్యాంపు కార్యాలయంలో ఉన్న ప్రభుత్వ ఫర్నీచర్‌ను జగన్ ఎందుకు వెనక్కి పంపలేదని ఇప్పటికైనా ఫర్నిచర్‌ను వెంటనే ప్రభుత్వానికి అప్ప చెప్పి పాప పరిహారం చేయించుకోవాలని ఈ సందర్భంగా నెట్టెం రఘురామ్ డిమాండ్ చేశారు.



## భారీ ర్యాలీతో స్వాగతం

**ఒంగోలు, జూన్ 17 (ఆంధ్రప్రత్రిక) :** పార్లమెంటు సభ్యులుగా గెలుపొంది మొదటిసారి మార్కాపురంకు విచ్చేసిన సందర్భంగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారిని భారీ ర్యాలీ తో స్వాగతం పలికిన తెలుగు దేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఈ సందర్భంగా మార్కా పురంలో ని మాగుంట కార్యాలయం లో యం. పి గారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమం లో పాల్గొన్న కందుల నారాయణ రెడ్డి గారి సోదరుడు కందుల రామిరెడ్డి గారు, కందుల నారాయణ రెడ్డి గారి తనయులు విగ్నేష్ గారు, మాజీ చైర్మన్ కృష్ణ రెడ్డి, పోలిరెడ్డి, శ్రీ పరమేశ్వర రెడ్డి మరియు పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com